విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999



# చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

సంపుటి : 14 ● సంచిక : 117 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi ఆదివారం 10 మే 2026 ● పేజీలు : 8 ● వెల 2/-


## నేడు ప్రధాని మోడీ రాక

### నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధింపు



**హైదరాబాద్,మే9 :** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించ నున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ ఆదివారం మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు. ప్రధాని పర్యటనను

మిగతా 2వ పేజీలో..

# బెంగాల్ సిఎంగా సువేందు అధికారి

- ఆయనతోపాటు ఐదుగురు మంత్రుల ప్రమాణం
- ప్రమాణం చేయించి గవర్నర్‌ఆర్ఎన్ రవి
- హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
- చంద్రబాబు సహా పలు రాష్ట్రాల సిఎంలు హాజరు



**కోల్‌కతా,మే9 :** పశ్చిమ బెంగాల్‌లో మొట్టమొదటిసారి కమలదళ సర్కారు కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భాజపా నేత సువేందు అధికారి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో సువేందు చేత బెంగాల్ గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రమాణం చేయించారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. అగ్నిమిత్ర పాల్, దిలీప్ ఘోష్, అశోక్ కిర్టానియా, నిశిత్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, యోగి ఆదిత్యనాథ్, రేఖా గుప్తా, భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబిన్ తదితరులు హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్,

మిగతా 2వ పేజీలో..

## పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు

- సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి
- రోడ్ల విస్తరణతో పాటు మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సిఎం రేవంత్



**హైదరాబాద్,మే9 :** ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళు_న్నామన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించు కున్నామని చెప్పారు.ట్రాఫిక్

మిగతా 2వ పేజీలో..

## బెంగాల్ ప్రజలకు మోడీ సాష్టాంగ ప్రణామం


### అశేషంగా హాజరైన ప్రజలకు అభివాదం



**కోల్‌కతా,మే9 :** పశ్చిమ బెంగాల్ నూతన ముఖ్యమంత్రి సువేందు అధికారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ ప్రజలకు సాష్టాంగ వందనం చేశారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. భారీ సంఖ్యలో హాజరైన ప్రజలను చూసిన ప్రధాని మోదీ ముందుగా చేతులు ఊపుతూ అభివాదం చేశారు. అనంతరం మోకాళ్లపై కూర్చుని, చేతులు జోడించి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ బెంగాల్ చరిత్రలో బీజేపీ తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. తమకు మద్దతుగా నిలిచిన ఆ రాష్ట్ర ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ విధంగా తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్రనేతలు హాజరయ్యారు. దాదాపు పదిహేనేళ్లు పశ్చిమ బెంగాల్‌ను పాలించిన మమతా బెనర్జీ తాజా ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. గతంలో తృణమూల్ కాంగ్రెస్‌లో ఉన్న సువేందు అధికారి, ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నేతగా ఎదిగారు. బెంగాల్‌లో బీజేపీ విజయంలో కీలక పాత్ర పోషించి ఏకంగా ముఖ్యమంత్రి అయిపోయారు.

## ప్రధాని మోడీ ఆత్మీయ పరామర్శ

### 97 ఏళ్ల మఖన్‌లాల్ సర్కార్‌కు పాదాభివందనం



**కోల్‌కతా,మే9 (చట్టం) న్యూస్ :** పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పశ్చిమ బెంగాల్ కొత్త ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వేదికపై 97 ఏళ్ల వృద్ధుడు మాఖన్ లాల్ సర్కార్ పాదాలకు మోదీ నమస్కరించడం చర్చనీయాంశంగా మారింది. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వేదికపై మాఖన్ లాల్ సర్కార్‌ను సన్మానించి, కౌగలించుకున్న

మిగతా 2వ పేజీలో..


## ఎట్టకేలకు తమిళనాడు

# ఉత్కంఠకు తెర

- తమిళనాడు కొత్త సిఎంగా విజయ్
- విజయ్‌ను నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు
- నేడు పది గంటలకు సిఎంగా విజయ్ ప్రమాణం
- మద్దతు లేఖలు సమర్పణ.. గంటన్నరకు పైగా చర్చలు
- గవర్నర్ లేఖతో బయటకు వచ్చిన టివికె అధినేత
- 13లోగా మెజార్టీ నిరూపించుకోవాలని గవర్నర్ సూచన
- ప్రభుత్వానికి బయటనుంచి మద్దతుకు చిన్న పార్టీల నిర్ణయం

**చెన్నై,మే9 (చట్టం) న్యూస్ :** తమిళనాడు రాజకీయాల్లో అనిశ్చితి వీడింది. సిఎంగా జోసెఫ్ విజయ్ నియమితులయ్యారు. దీంతో ఆయన నేడు ఉదయం పదిగంటలకు తమిళనాడు సిఎంగా ప్రమాణం చేయనున్నారు. నెహ్రూ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత నాలుగు రోజుల ఉత్కంఠకు తెరదించుతూ శనివారం గవర్నర్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ప్రకటన చేశారు. అంతకుముందు విజయ్ తన అనుచరులతో కసలి గవర్నర్ను కలిసి చర్చించారు. తనకు మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలను అందించారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ జోసెఫ్ విజయ్‌ను సిఎంగా నియమిస్తూ లేఖలను అందించారు. దాదాపు గంటా నలభై నిముషాలు వీరి భేటీ జరిగింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కీలక మలుపులు తిరిగిన అత్యధిక స్థానాలు గెలిచిన విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు తెలపడంతో ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ లైన్ క్లియర్ చేశారు. ఈ మేరకు తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్‌ను నియమిస్తూ లోక్‌భవన్ ఓ ప్రకటన విడుదల చేసింది. శనివారం గవర్నర్‌ను కలిసి తమకు మద్దతిచ్చిన పార్టీల లేఖలను అందజేసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ కోరారు. మెజార్టీ మార్క్ (118)కు చేరుకోవడంతో గవర్నర్ సమ్మతించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియం వేదికగా టీవీకే చీఫ్ విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మే 13వ తేదీలోగా బల నిరూపణ చేసుకోవాలని సూచించారు. దీంతో ఇక తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో..




## 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి

- రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర రింగు రోడ్డు
- వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి నారాయణ సమీక్ష



**విశాఖపట్నం,మే9 (చట్టం) న్యూస్ :** రానున్న 50 ఏళ్లలో విశాఖ నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సెమీ రింగురోడ్డు నిర్మిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ అన్నారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర రింగు రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్పారు. వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి అధికారులతో నారాయణ సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరం. దీనిపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించాం. మాస్టర్‌ప్లాన్ అంశంలో వచ్చిన వినతులపై ఈ సమావేశంలో చర్చించాం. ఎమ్మెల్యేల నుంచి అందిన వినతుల్లో 90 శాతం పరిష్కరించాం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ విస్తరించి ఉంది. ఈనెల చివరి నాటికి సెమీ రింగురోడ్డు డీపీఆర్ సిద్ధమవుతుంది. భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఏడు కనెక్టింగ్ రోడ్లను వీఎంఆర్డీఏ నిర్మిస్తోంది. ఇప్పటికే మూడు పూర్తయ్యాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు

మిగతా 2వ పేజీలో..

## ఎపిలో పలువురు ఐఎఎస్‌ల బదిలీలు

**అమరావతి,మే9 (చట్టం) న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఐఏఎస్ అధికారుల బదిలీలు, అదనపు బాధ్యతలపై శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న శశి భూషణ్ కుమార్‌కు జలవనరుల శాఖ బాధ్యతలు అప్పగించింది. జలవనరుల శాఖ స్పెషల్ సీఎస్, ఫుల్ అడిషనల్ ఛార్జ్ బాధ్యతల నుంచి సీఎస్ సాయి ప్రసాద్‌కు ప్రభుత్వం రిలీఫ్ ఇచ్చింది. పర్యావరణ, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండేకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు జీఓ ఆర్టీ నెంబర్ 918ను సీఎస్ జి.సాయి ప్రసాద్ జారీ చేశారు.

## విధ్వంసం నుంచి వికాస దిశగా పయనం

### భయం నుంచి భరోసా దిశగా రాష్ట్రం అభివృద్ధి

### మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

**అమరావతి,మే9 (చట్టం) న్యూస్ :** విధ్వంస పాలన నుంచి వికాస పాలన వైపు రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... 23 నెలల కూటమి పాలనలో భయపెట్టే రాజకీయాలకు ముగింపు పలికి, భరోసా కలిగించే పరిపాలన అందుతోందన్నారు. వైసీపీ హయాంలో ప్రజల సమస్యలు చెప్పుకోవడానికే భయపడేవారని.. నేడు ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. వైజాగ్ అంటే ఒకప్పుడు గంజాయి గుర్తొచ్చేదని.. నేడు గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు గుర్తుకొస్తున్నాయని మంత్రి అన్నారు. అరకు, పాడేరు ప్రాంతాల్లో గంజాయి తోటల స్థానంలో కాఫీ తోటలు విస్తరిస్తున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్రకు రైల్వే జోన్ సాధించడం కూటమి ప్రభుత్వ చరిత్రాత్మక విజయంగా చెప్పుకొచ్చారు. యువత చేతిలో ఆయుధాలు కాదు.. ఉద్యోగాలు, నైపుణ్యాలు, అవకాశాలు ఉండాలనేదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడం రాష్ట్ర చరిత్రలో గొప్ప సంఘటనన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కేంద్ర సహకారంతో వేల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని సంధ్యారాణి అన్నారు. గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి కఠిన చర్యలు

మిగతా 2వ పేజీలో..

## దుర్గమ్మను దర్శించుకున్న లోకేశ్

### పూర్ణకుంభ స్వాగతం పలికిన అధికారులు

**విజయవాడ,మే9 (చట్టం) న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం విజయవాడ ఇంద్రకిలాద్రిపై కనకదుర్గమ్మను ఐటీ శాఖ మంత్రి, టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం ఆలయానికి వచ్చిన మంత్రికి దేవాదాయ కమిషనర్ రాంచంద్ర మోహన్, ఆలయ ఈవో శీనా నాయక్, పాలక మండలి చైర్మన్ బొర్ర రాధా కృష్ణ..

మిగతా 2వ పేజీలో..



# బిజెపి నాయకత్వ పటిమ అమోఘం

## బెంగాల్ సిఎం సువేందుకు పవన్ శుభాకాంక్షలు

**అమరావతి,మే9 :** పశ్చిమ బెంగాల్‌లో తొలిసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావడంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో ఈ చరిత్రాత్మక విజయాన్ని సాధించడానికి సంవత్సరాల తరబడి పోరాటం చేశారన్నారు. దీనికి దృఢంగా నిలిచిన బీజేపీ బెంగాల్ నాయకత్వానికి, పార్టీ కార్యకర్తలకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు. 'ప్రజాకేంద్రిత పాలనను అందించడంలో నూతన బీజేపీ ప్రభుత్వం విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. దీనిని కేవలం బీజేపీ లేదా పశ్చిమ బెంగాల్ విజయంగానే కాకుండా, భారత ప్రజల గెలుపుగా భావిస్తున్నాను. సంవత్సరాలుగా హింస, అరాచకం, అక్రమ వలసలు, తీవ్రవాద చొరబాట్లపై పెరుగుతున్న ఆందోళనలకు పశ్చిమ బెంగాల్ సాక్ష్యంగా నిలిచింది. ఇవి సామాజిక సామరస్యం, జాతీయ భద్రతకు తీవ్రమైన సవాళ్లను విసిరాయి. ఇలాంటి కీలక సమయంలో జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, బలమైన పాలనతో ఈ సవాళ్లను పరిష్కరించడానికి ఇచ్చిన ఈ ప్రజా తీర్పు గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయ ఉద్యమానికి సైద్ధాంతిక పునాది వేసిన దార్శనికుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నా నివాళులు. శ్యామా ప్రసాద్ జన్మస్థలమైన పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ సాధించిన విజయం.. ఆయన దార్శనికత, సిద్ధాంతానికి తగిన నివాళిగా నిలుస్తోంది. ఈ ప్రజా తీర్పు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ అద్భుతమైన విజయానికి దోహదపడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, బీజేపీ పశ్చిమ బెంగాల్ అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య, ప్రతి బీజేపీ కార్యకర్తకు నా హృదయపూర్వక అభినందనలు' అంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

## చంద్రబాబు, పవన్ నివాసాలకు మోడీ

**హైదరాబాద్,మే9 :** ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా నగరంలోని ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నివాసాలకు ప్రధాని వెళ్లే అవకాశముంది. ఇప్పటికే చంద్రబాబు, పవన్ నివాస మార్గాల్లో భద్రతా సిబ్బంది ప్రధాని కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు. పవన్ కళ్యాణం ముక్కు సర్జరీతో రెస్ట్ తీసుకుంటున్నారు. చంద్రబాబు శనివారం బెంగాల్ సిఎం సువేందు అధికారి ప్రమాణానికి కూడా హాజరయ్యారు.

## నేడు ప్రధాని మోడీ రాక

**మొదటి పేజి తరువాయి..**

దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు, స్నైపర్లు, మఫ్టీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ముఖ్యంగా బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పరేడ్ గ్రౌండ్స్ వరకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటూ సికింద్రాబాద్ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు

## ప్రధాని మోడీ ఆత్మీయ పరామర్శ

**మొదటి పేజి తరువాయి..**

ప్రధాని, అనంతరం ఆయన కాళ్లకు నమస్కరిం చారు. బెంగాల్‌లోని సిలిగురికి చెందిన మాఖన్ లాల్ సర్కార్ బీజేపీ సీనియర్ నాయకుడు. ఆయన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడైన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి సన్నిహితుడిగా మెలిగారు. ఆయనకు సహాయకుడిగా పని చేశారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణానంతరం జరిగిన అంతిమ యాత్రలో కూడా మాఖన్ లాల్ పాల్గొన్నారని బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య తెలిపారు. కాంగ్రెస్ పాలన సమయంలో దేశభక్తి గీతం పాడినందుకు ఢిల్లీ పోలీసులు మాఖన్ లాల్ సర్కార్‌ను అరెస్టు చేసిన సంఘటనను కూడా బీజేపీ నేతలు గుర్తు చేసుకున్నారు. కోర్టులో క్షమాపణ చెప్పడానికి కూడా మాఖన్ లాల్ నిరాకరించారట. కోర్టులో కూడా అదే పాటను మళ్లీ పాడారట. దీంతో న్యాయమూర్తి.. మాఖన్ లాల్ తిరుగు ప్రయాణ ఖర్చులకు అవసరమైన వంద రూపాయలు ఇవ్వాలని ఆదేశించారట. బెంగాల్‌లో తొలిసారి బీజేపీ అధికారంలోకి రావడంతో ఆ సీనియర్ నాయకుడికి బీజేపీ నేతలు తగిన గౌరవం కల్పించారు.

## విధ్వంసం నుంచి వికాస దిశగా పయనం

**మొదటి పేజి తరువాయి..**

చేపట్టామని తెలిపారు. జగన్‌కు ఇంట్లో వారిపైనే గౌరవం లేదని.. ఇక ప్రజలపై గౌరవం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. అధికార దాహం కోసం యువత చేతికి కత్తులు, గొడ్డళ్లు ఇచ్చే వైసీపీ నేతల మోసపూరిత మాటలకు బలికావొద్దని.. కోడికత్తి శ్రీను ఉదంతాన్ని గుర్తు తెచ్చుకోవాలని సూచించారు. సూపర్ 6 పథకాలు గిరిజనులకు ఎంతగానో తోడ్పడుతున్నాయని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.


## దుర్గమ్మను దర్శించుకున్న లోకేశ్

**మొదటి పేజి తరువాయి..**

పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి ఆలయంలో లోకేశ్ ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దర్శనం అనంతరం లోకేశ్‌కు వేద పండితులు ఆశీర్వాదం అందించగా... అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని ఆలయ అధికారులు అందజేశారు. లోకేశ్ రాకతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా దుర్గమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ అభివృద్ధి గురించి అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అమ్మవారి దర్శనం కల్పించాలని అధికారులకు తెలిపారు. అనంతరం ఏపీ ప్రభుత్వ సలహాదారులు వేమూరి రవి కుమారు కుమారుడు కిరణ్ వివాహ వేడుకల్లో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి లక్షా ముప్పైవేలు విరాళం

**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మే 9 చట్టం ప్రతినిధి:** ఆగిరిపల్లి మండలం, కలటూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వేణుగోపాలస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కొలుసు పార్థసారథి గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం రూ.1.30 లక్షల విరాళాన్ని అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్థులు మంత్రివర్యులకు ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఎట్టకేలకు తమిళనాడు ఉత్కంఠకు తెర

**మొదటి పేజి తరువాయి..**

ఈనెల 10న కొలువు తీరనుంది. గవర్నర్ అపాయిమెంట్ ఇవ్వడంతో శనివారం సాయంత్ర లోక్‌భవన్‌లో ఆయనను విజయ్ కలుసుకున్నారు. టీవీకేకు మద్దతిస్తున్న కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయూఎంఎల్ నేతలు కూడా విజయ్ వెంట గవర్నర్‌ను కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖలను విజయ్ గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఇందుకు గవర్నర్ సమ్మతించారు.

చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తదుపరి మంత్రి వర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. ఈనెల 4న వెలువడిన ఫలితాల్లో విజయ్ టీవీకే 108 సీట్లతో ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం లేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన గవర్నర్ మూడుసార్లు విజయ్‌కు అనుమతి నిరాకరించారు. ఈనెల 10వ తేదీతో గవర్నర్ ఇచ్చిన గడువు ముగియనుండటంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. రెండు చోట్ల నెగ్గిన విజయ్ ఒకచోట వదులుకోవాల్సి ఉండటంతో టీవీకే బలం 107కు చేరింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, వామపక్షాల నుంచి నలుగురు

ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వడంతో అది 116కు చేరింది. అయితే మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతుపై సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఇద్దరు ఎమ్మెల్యేలున్న వీసీకే బేషరుతుగా టీవీకేకు మద్దతు తెలిపింది. దీంతో పూర్తి సంఖ్యాబలం చేకూరిన విజయ్ నాలుగోసారి గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. అయితే అప్పుడు కూడా సస్పెన్స్ కొనసాగింది. కేరళ పర్యటన ఉండటంతో గవర్నర్ అందుబాటులో లేరని చెప్పిన లోక్‌భవనన్ వర్గాలు ఆ తర్వాత కొద్దిసేపటికే గవర్నర్ పర్యటన రద్దయిందంటూ ఆపాయింట్‌మెంట్ ఖరారు చేసింది. దీంతో నాలుగోసారి గవర్నర్‌ను కలిసిన విజయ్ పూర్తి సంఖ్యాబలాన్ని గవర్నర్ ముందుంచారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. ప్రభుత్వ ఏర్పాటులో టీవీకేకు మద్దతు ఇస్తున్న వీసీకే.. క్యాబినెట్ బెర్తులు మాత్రం వద్దని చెప్పింది. 'మేం ప్రభుత్వంలో చేరబోం. వెలుపలి నుంచే మద్దతు ఇస్తాం. భవిష్యత్‌లో ప్రభుత్వంలో భాగం అవుతామా లేదా..? అన్నది చెప్పలేం. రాష్ట్రపతి పాలనను నివారించేందుకు, ప్రజల తీర్పును నెరవేరేలా చేసేందుకు ప్రభుత్వ ఏర్పాటులో భాగం అవుతున్నాం' అని వీసీకే చీఫ్ తిరుమావళవన్ మీడియాకు వెల్లడించారు. తాము ఇప్పటికీ డీఎంకే నేతృత్వంలోని కూటమిలోనే ఉన్నామని వీసీకే, ఐయూఎంఎల్ వెల్లడించడం గమనార్హం. ఇప్పటికే వామపక్షాలు కూడా క్యాబినెట్ పదవులు వద్దని చెప్పిన విషయం తెలిసిందే. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో చెన్నై సమీపంలో టీవీకే ఎమ్మెల్యేలు ఉంటున్న రిసార్ట్ బయట భద్రతను భారీగా పెంచారు. ప్రస్తుతం విజయ్‌కు మద్దతు ఇస్తున్న సభ్యుల సంఖ్య 120కి చేరింది. పార్టీల వారీగా సంఖ్యాబలం ఇలా ఉన్నాయి. టీవీకే : 107, కాంగ్రెస్ : 5, సీపీఐ : 2, సీపీఎం : 2, వీసీకే : 2, ఐయూఎంఎల్: 2 ఉన్నాయి.

# 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి

**మొదటి పేజి తరువాయి..**

బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రూ.14వేల కోట్లతో తాగునీటి ప్రాజెక్టు వస్తోంది. ఇది పూర్తయితే 95 శాతం ఇళ్లకు తాగునీరు అందుతుందని మంత్రి నారాయణ వివరించారు. మాస్టర్ ప్లాన్ మేరకు విశాఖ పట్టాణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరమని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామమని మంత్రి వెల్లడించారు. 'నగరం అభివృద్ధి చెందాలి అంటే మాస్టర్ ప్లాన్ అవసరం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ ఉంది. 4,387.36 చదరపు కిలోమీటర్ల పరిధిలో మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. మిగిలిన ప్రాంతంలో రానున్న అక్టోబర్ నెలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తాం. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన వినతులపై సమీక్షలో చర్చ జరిపాం. ఎమ్మెల్యేలు తీసుకువచ్చిన వినతులు 90 శాతం పైగా పరిష్కారం చూపాం. 2021లో రూపొందించిన మాస్టర్ ఎ÷-లాన్‌ను రీవిజిట్ చేయాలని ప్రజా ప్రతినిధులు సీఎంను కోరారు. దీనిపై భారీ ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. తొలుత 3720 అభ్యంతరాలు రాగా రెండవసారి 1236 అభ్యంతరాలు వచ్చాయి. సమీక్షకు హాజరుకాని ఎమ్మెల్యేలతో చర్చించి మాస్టర్ ప్లాన్ ప్రకటిస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు. హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమి రింగ్ రోడ్డు నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర సెమి రింగ్ రోడ్డు నిర్మాణం. ఈనెల చివరికి సెమి రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధం అవుతుంది. అలానే భోగాపురం విమానాశ్రయంకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం' అని మంత్రి నారాయణ వెల్లడించారు. మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ ఎకనామిక్ కారిడార్ ఆధారంగా సమీక్ష సమావేశం జరిగిందని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా మారుతోందన్నారు.

# పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు

**మొదటి పేజి తరువాయి..**

నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఫ్యూర్,క్యూర్, రేర్ అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించా మన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ఏరియాను మాన్యుఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆధునికీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలో నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలపై సమావేశంలో చర్చించారు.

## బెంగాల్ సిఎంగా సువేందు అధికారి

**మొదటి పేజి తరువాయి..**

భవానీపూర్ నుంచి ఆయన బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావటం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతాపై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు. అవివాహితుడైన 55 ఏళ్ల సువేందు.. బెంగాల్ కు 9వ సీఎంగా ప్రమాణం చేశారు. ఈ పదవి చేపట్టిన తొలి భాజపా నేతగా అరుదైన చరిత్ర సృష్టించారు. 1970 డిసెంబరు 15న బెంగాల్ తూర్పు మేదినీపూర్ జిల్లాలో సువేందు జన్మించారు. 1998లో మమతా బెనర్జీ స్థాపించిన తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అప్పటినుంచి దీదీకి నమ్మినబంటులా మారారు. 2004లో తమలుక్ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత రెండుసార్లు ఎంపీగా గెలిచి లోక్‌సభకు వెళ్లారు. గతంలో మమతా బెనర్జీ క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. మమత మేనల్లుడి కారణంగా ఆమెతో విభేదించి.. 2020లో టీఎంసీని వీడి కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అప్పటినుంచి రాష్ట్రంలో భాజపాను ముందుండి నడిపించారు. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో, తాజా ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించి సంచలనం సృష్టించారు.

# మాలవాండ్లపల్లిలో తాగునీటి కోసం వారం రోజులుగా ప్రజల ఎదురుచూపులు..!

### డ్రిప్ పైపుల వద్ద బిందెలతో మహిళల కష్టాలు -- తక్షణ చర్యలు కోరుతున్న గ్రామస్తులు

**నార్పల,మే ,9,(చట్టం) న్యూస్ :** నార్పల మండలం మాలవాండ్లపల్లి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది.గత వారం రోజులుగా గ్రామ ప్రజలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతూ ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ పరిధిలో ఉన్న తాగునీటి బోరు తరచూ రిపేర్లకు గురవుతుండటంతో గ్రామంలో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయిందని గ్రామస్తులు వాపోతున్నారు.

గ్రామంలో తాగునీరు అందక పోవడంతో మహిళలు, వృద్ధులు బిందెలతో ఊరి చివర ఉన్న బావుల వద్దకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.అంతే కాకుండా సమీపంలోని తోటలలో కరెంట్ వచ్చిన సమయాల్లో డ్రిప్ పైపుల ద్వారా కారే నీటిని పట్టుకుని ఇంటికి మోసుకెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.డ్రిప్ పైపుల దగ్గర బిందెలతో మహిళలు క్యూలైన్లలో నిలబడిన దృశ్యాలు గ్రామంలో నెలకొన్న సమస్య తీవ్రతను తెలియ జేస్తున్నాయి.వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న వేళ కనీస తాగునీటి సౌకర్యం లేక ప్రజలు అల్లాడి పోతున్నారు.ముఖ్యంగా చిన్నపిల్లల చదువులు కూడా ప్రభావితమ వుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. "ప్రతిసారి బోరు రిపేర్లు చేస్తామని చెబుతున్నారు కానీ శాశ్వత పరిష్కారం మాత్రం



చూపించడం లేదు.కొత్త బోరు ఏర్పాటు చేయాలని లేదా ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని" గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

ఈ విషయంపై నార్పల మండల ఆర్డబ్ల్యూఎస్ అధికారి జనార్దన్‌ను వివరణ కోరగా,మాలవాండ్లపల్లి తాగునీటి కోసం ఒకటే బోరు ఆధారమని తెలిపారు. బోరులో నీటి సమస్య లేదని, అయితే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మోటార్ తరచూ దెబ్బతినడంతో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు.ఇప్పటికే బోరును మరమ్మతులు చేయించి గ్రామానికి నీటి సరఫరా పునరుద్ధరించామని, అదనంగా పక్కనే ఉన్న కొట్టాల గ్రామం నుంచి కూడా తాగునీరు అందించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.అయితే గ్రామ ప్రజలు మాత్రం తాత్కాలిక మరమ్మతులతో కాకుండా శాశ్వత పరిష్కారం చూపించాలని,భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి 15 న గ్రామీణ సమ్మెను జయప్రదం చేయండి

**అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**



**భూదాన్ పోచంపల్లి ; మే 09 (చట్టం ప్రతినిధి) :** విబి- జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ను పునరుద్ధరించాలని, ఉపాధి హామీని రక్షించాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలి ఈనెల 15 దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ సమ్మె లో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. శనివారం చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామంలోని ఉపాధి హామీ అని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహా మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికుల సమస్యలు చెప్పలేనన్ని ఉన్నాయని ఆవేదవెలిబుచ్చారు. రోజు రెండు మూడు కిలోమీటర్లు పని కోసం నడిచిపోవడం, పని అయిపోయిన తర్వాత ఎర్ర టెండలు ఇంటికి నడిచి రావడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొని వడదెబ్బకు గురవుతున్నారని అన్నారు. పని ప్రదేశంలో ఈ కేవైసీ పేరుతో గంటల తరబడి ఫోటోలు తీయడం ఆ ఫోటోలు రాకపోతే తిరిగి ఇంటికి పోవడం జరుగుతుందని అన్నారు. మరోపక్క తాగడానికి నీళ్లు లేకపోవడం, నీడ కోసం టెంట్ లేకపోవడం, ఓ.ఆర్. ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు లేకపోవడం వల్ల కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. చేసిన పనికి వారం వారం డబ్బులు ఇవ్వకపోవడం, కూలీ ఎంత వస్తుందో తెలియజేసి పే స్లిప్ కూడా ఇస్తలేరని ఆరోపించారు . రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, ప్రతి కార్మికుడికి తట్ట, పార, గడ్డపార, గొడ్డలి లాంటి పనిముట్లు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలనే డిమాండ్ల సాధన కోసం ఈనెల 15 గ్రామీణ సమ్మె (ఉపాధి హామీ పని బందు) లో ఉపాధి హామీ కార్మికులు లక్షలాదిగా పాల్గొనాలని నర్సింహ కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గంగాదేవి సైదులు మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి, ప్రభుత్వ భూములు సేద్యం చేసుకుంటున్నా వ్యవసాయ కూలీలకు, పేదలకు పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ల సాధన కోసం ఈనెల 13 న చౌటుప్పల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభలో కూడా వ్యవసాయ కార్మికులు, పేదల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు మానే సాలయ్య, సహాయ కార్యదర్శి రాపోతు పద్మ, మండల నాయకురాలు చెరుకు లక్ష్మమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ చినగొని అనిత, కార్మికులు జంగమ్మ, సత్తమ్మ, పద్మ, కమలమ్మ, బుచ్చమ్మ, జయలక్ష్మి, కలమ్మ, అశోక్, సంతోష, జయమ్మ, పూలమ్మ, మహాంకాళి, లావణ్య, జ్ఞానేశ్వరి, అంజమ్మ, జయమ్మ, అనిత, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.-

# రాష్ట్రంలోనే కరీంనగర్ మార్కెట్ గా ఆదర్శంగా తీర్చిదిద్దుతాం..

- **రైతులకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటాం..**
- **రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యం..**
- **మద్దతు ధరతో పాటు అన్ని రకాలుగా అభివృద్ధికి తోడ్పడుతాం..**
- **కరీంనగర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ఆకుల నరసయ్య**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 9 ,(చట్టం బ్యూరో) :** తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ మార్కెట్ కమిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రైతు సంక్షేమంలో దిక్సూచిగా నిలిచేలా కృషి చేస్తామని కరీంనగర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ఆకుల నరసయ్య పేర్కొన్నారు. కరీంనగర్ మార్కెట్ యార్డులో శు క్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్యతో పాటు పాలకవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. చైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులను రాజేంద్రావు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ కరీంనగర్ మార్కెట్ యార్డ్ పరిధిలో రైతులకు ఏ ఇబ్బంది వచ్చినా అండగా ఉంటామని తెలిపారు. ధాన్యం కొనుగోలు తోపాటు మద్దతుగా కల్పించే విషయంలో రైతులకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవహరిస్తున్న నేపథ్యంలో రైతుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అదేవిధంగా 1991 వ సంవత్సరంలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్గా పనిచేసిన వెలిచాల రాజేందర్ రావు సూచనలు సలహాలు తీసుకుంటూ ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. గొప్ప మార్కెట్ గా తీర్చిదిద్దేందుకు తనతోపాటు పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. తనతో పాటు డైరెక్టర్లంతా వ్యవసాయంపై చక్కని అవగాహన ఉందని రైతుల కష్టసుఖాలు అందరికీ తెలుసు అని తెలిపారు. రైతులకు సేవ చేసే గొప్ప బాధ్యతను ప్రభుత్వం అప్పగించిందని ప్రభుత్వ నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతుల సేవకే అంకితమై పని చేస్తామని పేర్కొన్నారు. ఒకవైపు రైతులకు అన్ని విధాలా అండగా ఉంటూనే రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని ఆకుల నరసన్న తెలిపారు. మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమించిన సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు విప్ లు ఎమ్మెల్యేలతో పాటు కరీంనగర్ కాంగ్రెస్ నేతలు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చైర్మన్ తో పాటు మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులను వెలిచాల రాజేందర్ రావు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆకుల నర్మదా, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన సందర్భంగా అన్నదానం..**

రాష్ట్ర రవాణా బిజీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి పొన్న ప్రభాకర్ జన్మదిన సందర్భంగా కట్టరాంపూర్ హనుమాన్ టెంపుల్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య కార్పొరేటర్ ఆకుల నర్మదా ఆధ్వర్యంలో హనుమన్ స్వాములకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమాన్ స్వాములు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆకుల నరసయ్య నర్మద హనుమాన్ భక్తులకు స్వయంగా వడ్డించారు. అదేవిధంగా హుస్నాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన సందర్భంగా ఆకుల నరసయ్య మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.

# ఉచిత కిడ్నీ ఆరోగ్య శిబిరం




**బోయిన్ పల్లి మండలం / మే 9 ,(చట్టం బ్యూరో) :** శ్రీ సప్తగిరి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో శివ ఏలెంట్ కిడ్నీ హాస్పిటల్ లో ఉచిత ఆరోగ్య శిబిరం ఆధ్వర్యంలో జరిగింది. రెండు రోజుల్లో ఉచితంగా చూడబడును కావున ఈ అవకాశాన్ని అందరూ సజిని ఓవపరచుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్స్ లైన్స్ మెంబర్స్ మిల్స్ ఆన్ విల్స్ డిస్టిక్ కో ఆర్డినేటర్ గడప కోటేష్ కుమార్ ఫార్మర్ డిస్టిక్ కోఆర్డినేటర్ పో రెడ్డి శ్రీహరి రెడ్డి క్లబ్ అధ్యక్షుడు కొండం అంజిరెడ్డి సెక్రటరీ అన్నమనేని శ్రీనివాస్ ట్రెజరర్ ఉప్పే మహేష్
వైస్ ప్రెసిడెంట్ కానుగంటి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



------

# ఎల్లంపేటలో బొడ్రాయి భూలక్ష్మి శ్రీలక్ష్మి సమేత ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం

**హాజరైన మరిపెడ మండల మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ ప్రగతి శ్రీపాల్ రెడ్డి**



**మహబూబాబాద్ జిల్లా మరిపెడ ,మే 9,చట్టం న్యూస్ :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, ఎల్లంపేట గ్రామంలో.. శ్రీశ్రీశ్రీ గుమ్మా మహేశ్వర స్వామి ధ్వజస్తంభ గణపతి పార్వతి సుబ్రహ్మణ్యేశ్వర నవగ్రహ సహిత గ్రామ దేవత నాభిశిల బొడ్రాయి భూలక్ష్మి శ్రీ లక్ష్మీ సమేత ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరైన మరిపెడ మండలం మున్సిపాలిటీ చైర్మన్ పర్సన్ శ్రీ ప్రగతి-శ్రీపాల్ రెడ్డి వారి వెంట సీనియర్ నాయకులు ఎల్లంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గండి వీరభద్రం , కొండం దశరథ్ , చెన్నూరి మహేష్ , సుదర్శన్ రెడ్డి,మహబూబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్, గందసిరి బిక్షపతి, మరిపెడ మండల ఏవో వీరా సింగ్, ఎల్లంపేట యువజన నాయకులు వంశి, నవీన్, మనోజ్, వెంకట్ సాయి,ముస్తఫా , సందీప్,గ్రామ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీతా కార్పొరేషన్ చైర్మెన్ గా నామినేట్ అయిన చంద్రశేఖర్ గౌడ్‌ను సన్మానించిన గౌడ సత్రం చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 9,( చట్టం బ్యూరో ) :** రాష్ట్ర ప్రభుత్వంచే నామినేట్ అయిన కల్లుగీతా సహకార పారిశ్రామిక సంస్థ కార్పొరేషన్ చైర్మన్ మోత్కూరి చంద్రశేఖర్ గౌడ్ ను జగిత్యాల జిల్లా కొండగట్టు గౌడ నిత్యాన్నధాన సత్రం ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్, ట్రస్ట్ ప్రచార కార్యదర్శి కోరెపు శ్రీకాంత్ గౌడ్ లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘణంగా సన్మానించారు. రాష్ట్రంలోని కల్లుగీతా కార్మికుల సంక్షేమం కొరకు పాటుపడాలని కల్లుగీత వృత్తిని కాపాడి ఆధునిక పద్దతులతో గీతా కార్మికులకు రక్షణ కల్పించాలని నూతనంగా నామినేట్ అయిన చైర్మన్ మోత్కూరి చంద్రశేఖర్ గౌడ్ ను కోరినట్లు తెలిపారు. కొండగట్టు గౌడ నిత్యాన్నధాన సత్రం అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు తెలిపారు.

# పేద కుటుంబానికి ఆర్ధిక సహాయం అందించిన గ్రామ సర్పంచ్,మరియు ఉప సర్పంచ్



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 9 ,(చట్టం బ్యూరో) :** విలాసాగర్ గ్రామానికి చెందిన సాగరం గౌరయ్య కూతురి వివాహ కార్యక్రమానికి విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య గారు,ఉపసర్పంచ్ పొత్తూరి శైలజ రాజు గార్ల ఆధ్వర్యంలో ?10,000 నగదు ఆర్థిక సాయం తో పాటు 25 కిలోల బియ్యాన్ని,పట్టువస్త్రాలు అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలోని పేద కుటుంబాలకు అవసరమైన సమయంలో అండగా నిలబడటం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు,గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్,మార్కెట్ డైరెక్టర్ కళ్ళేపల్లి సతీష్ మరియు పలువురు పాల్గొన్నారు

# టీవైజేఏఫ్ రాష్ట్ర సమన్వయకర్తగా చాపల సత్యం

**వర్షం వ్యక్తం చేస్తున్న యూనియన్ నాయకులు**



**ఆందోల్ మండల్ ప్రతినిధి మే 9 ( చట్టం ) న్యూస్ :** తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ( రాష్ట్ర సమన్వయకర్త ) అలాగే టీవైజేఏఫ్ సోషల్, డిజిటల్ మీడియా రాష్ట్ర ఇంచార్జిగా జోగిపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ చాపల సత్యనారాయణ (సత్యం)ను నియమించడం జరిగిందని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు తెలియజేశారు. దీంతో ఆ యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చాపల సత్యం మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు, సహకరించిన సహచర మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ బాధ్యతలను సమర్ధవంతంగా కొనసాగిస్తానన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ అనుమతి పొందిన పిడిఎఫ్, డిజిటల్ పేపర్లతో పాటు సోషల్ మీడియా, యూట్యూబ్ పనిచేస్తున్న రిపోర్టర్లు సమాజంలో పేరుకుపోతున్న సమస్యలన్నిటిని బయటకు తీయడంలో ముందంజలో ఉన్నారన్నారు. ప్రభుత్వం వర్కింగ్ లో ఉన్న జర్నలిస్టులను గుర్తించడంలో విఫలం అవుతుందన్నారు. ఇప్పటికైనా వర్కింగ్ జర్నలిస్టులందరిని గుర్తించి అక్రిడేషన్లతో సమానంగా ఇండిపెండెంట్ కార్డులను జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యలపై పోరాడే గొంతుకలను అణిచివేయడం ప్రజాస్వామ్య విరుద్ధం: ఏనుగు మనోహర్ రెడ్డి

**స్తంభంపల్లిలో అక్కనపల్లి కరుణాకర్ ను దీ=హా నేతలతో పరామర్శ**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 9,( చట్టం బ్యూరో ) :** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ప్రశ్నించే గొంతుకలను అక్రమ అరెస్టులతో అణిచివేయడం ప్రజాస్వామ్యానికే విరుద్ధమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం బోయిన్ పల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అక్కనపల్లి కరుణాకర్ ను ఆయన పరామర్శించారు. ఇటీవల జైలుకు వెళ్లి వచ్చిన నేపథ్యంలో కరుణాకర్ కు ఆయన సంఘీభావం ప్రకటించారు. ?ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజా సమస్యలపై పోరాటం చేసే ఉద్యమకారులను గౌరవించినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యం అనిపించుకుంటుందని పేర్కొన్నారు. అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని, ఉద్యమకారులకు ఎప్పుడూ ప్రజల ఆశీస్సులు ఉంటాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇలాంటి పోకడలు మానుకోవాలని సూచించారు.
?ఈ కార్యక్రమంలో వేములవాడ కోర్ట్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడిసె సదానందం, బోయిన్ పల్లి మాజీ మండల అధ్యక్షులు మేడుదల మల్లేశం, ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, స్తంభంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కస్తూరి బాపురెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అల్లూరి రవీందర్ రెడ్డి, బోయిని రాజు తదితరులు పాల్గొన్నారు.

# అతిపెద్ద పార్టీ అయినా ప్రతిపక్షంలో ఉన్నాం

### పార్లమెంటులో ప్రమోద్ మహాజన్ ఛతురోక్తులు

న్యూఢిల్లీ,మే9 :భారత రాజకీయాలపై దివంగత భాజపా నేత ప్రమోద్ మహాజన్ గతంలో ఓసారి పార్లమెంటులో చేసిన ప్రసంగం ప్రస్తుతం వైరల్‌గా మారింది. వాజ్‌పేయ్ 13 రోజుల పాలన అనంతరం మెజార్టీ నిరూపిచుకోవడంలో విఫలం కావడంతో విపక్షంలో కూర్చుకున్నారు. 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో విశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా నాటి భాజపా నేత ప్రమోద్ మహాజన్ ప్రసంగిస్తూ సంకీర్ణ రాజకీయాల్లో వైరుధ్యాల గురించి తనదైన శైలిలో వివరించారు. ఈ క్రమంలో గతంలో పార్లమెంటరీ బృందం చైనా పర్యటన విషయాలను ఉదహరించారు. భారత ప్రజాస్వామ్యం ఎలా పనిచేస్తుందనే విషయాన్ని తెలుసుకునేందుకు చైనా ప్రతినిధులు ఆసక్తి చూపించారని.. వారికి ఆ విషయాలను ప్రమోద్ వివరించిన తీరు సభలో హాస్యం పండించింది. నేను ప్రమోద్ మహాజన్. లోక్‌సభ సభ్యుడిని. అతిపెద్ద రాజకీయ పార్టీకి చెందిన నేతను. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నాను. కాంగ్రెస్ ఎంపీ శ్రీబల్లవ్ పాణిగ్రహీని చూపిస్తూ.. ఆయన రెండో అతిపెద్ద పార్టీకి చెందినవారు. ప్రభుత్వం బయట ఉన్నప్పటికీ.. ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారు. సీపీఎం నేత ఎంఏ బేబీని పరిచయం చేస్తూ.. ఆయన మూడో అతిపెద్ద పార్టీకి చెందినవారు. కూటమిలో ఉన్నారు కానీ ప్రభుత్వంలో లేరు. చివరగా.. రమాకాంత్ ఖలాప్ (నాడు మహారాష్ట్రవాదీ గోమంతక్ పార్టీ నేత). ఆ పార్టీకి చెందిన ఒకే ఒక సభ్యుడు. కానీ, ప్రభుత్వంలో ఉన్నారు' అని ప్రమోద్ మహాజన్ వివరించడంతో సభలో నవ్వులు విరిశాయి. 1996 లోక్‌సభ ఎన్నికల్లో అతిపెద్ద రాజకీయ పార్టీగా భాజపా అవతరించినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ రాలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు నాటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ ఆహ్వానించడంతో వాజ్‌పేయీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ప్రాంతీయ పార్టీల మద్దతు లభిస్తుందని ఆయన భావించినప్పటికీ.. వారు తోడుగా నిలవకపోవడంతో ప్రభుత్వం కూలిపోయింది. దీంతో 13 రోజులకే వాజ్‌పేయీ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత భాజపా, కాంగ్రెస్ మినహా మిగతా పార్టీలు యునైటెడ్ ఫ్రంట్‌గా ఏర్పాటవగా దేవెగౌడ ప్రధాని అయ్యారు. ఆ సమయంలో కాంగ్రెస్ ఈ ప్రభుత్వానికి వెలుపలి నుంచి మద్దతు ప్రకటించింది.

## ఎక్స్ బయోను అప్‌డేట్ చేసిన మమత

### మాజీ సిఎంగా పేరు మర్చుకున్న దీదీ

కోల్‌కతా,మే9 : పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన మమతా బెనర్జీ.. ఎట్టకేలకు తన పరాజయాన్ని అంగీకరించారు. రాష్ట్రంలో భాజపా సర్కారు కొలువుదీరిన నేపథ్యంలో.. ఆమె తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన మమత ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సీఎం పదవికి రాజీనామా చేసేందుకు నిరాకరించారు. ఆ తర్వాత మే 7వ తేదీతో అసెంబ్లీ గడువు పూర్తైన నేపథ్యంలో గవర్నర్ ఆర్.ఎన్.రవి దానిని రద్దు చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. నేడు రాష్ట్ర సీఎంగా భాజపా (నేత సువేందు అధికారి ప్రమాణం చేశారు. దీంతో దీదీ తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. 'అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక ఛైర్‌పర్సన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి (15, 16, 17వ విధానసభ)' అని మార్చుకున్నారు. అంతకుముందు 'పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి' అని మాత్రమే ఉండేది.

## పర్యాటకులకు కనువిందు కైలాసగిరిపై త్రిశూల్ ప్రారంభం

విశాఖపట్నం,మే9 : విశాఖ కైలాసగిరికి అదనపు ఆకర్శణ వచ్చింది. పర్యాటకులకు విందుచేసేలా తీర్చిదిద్దారు. పర్యాటకులను ఆకట్టుకునేలా విశాఖలోని కైలాసగిరిపై రూ.3 కోట్లతో చేపట్టిన 'త్రిశూల్ ప్రాజెక్టు'ను మంత్రులు నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, విశాఖ ఎంపీ శ్రీభరత్ ప్రారంభించారు. ఇందులో భాగంగా భారీ త్రిశూలాన్ని ఏర్పాటు చేశారు. తుపాన్లు, ప్రచండ గాలులనూ తట్టుకునేలా దీన్ని నిర్మించారు. త్రిశూలం పొడవు 65 అడుగులైతే... అందులో ఢమరుకం 10 అడుగుల ఎత్తు, 18 అడుగుల వెడల్పు ఉంది. నగరంలో వివిధ ప్రాంతాల నుంచి కూడా కనిపించేలా ఎత్తయిన కొండపై నిర్మించడమేగాక.. త్రిశూలం వెలుగులు విరజిమ్మేలా లోపల ఎల్‌ఈడీ దీపాలు అమర్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణు కుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల శ్రీనివాస్, లోకం మాధవి, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## తాగుబోతు చేతిలో కుమారుడు హతం

**భీమవరం,మే9 :** అత్తిలి మండలం ఈడూరు గ్రామంలో తండ్రి చేతిలో కుమారుడు దారుణ హత్యకు గురయ్యాడు. మద్యం మత్తులో తండ్రి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన గణేశ్ ట్రాక్టర్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. గణేశ్ తరచూ మద్యం సేవించడంతో ఇంట్లో గొడవలు జరిగేవి. ఈ క్రమంలో అతిగా మద్యం సేవించిన గణేశ్ తన కొడుకు శామ్యూల్ రాజు(19)పై దాడి చేశాడు. కత్తెరతో శామ్యూల్‌పై విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించగా మార్గమధ్యలోనే మృతిచెందాడు. సమాచారం అందిన వెంటనే అత్తిలి పోలీసులు అక్కడకు చేరుకుని నిందితుడు గణేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కన్న కొడుకును తండ్రి అతికిరాతకంగా చంపడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## రైతులంటే పట్టింపులేని సిఎం రేవంత్

### అకాల వర్షాలతో నష్టపోయినా చర్యలు లేవు

### మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

సిద్దిపేట,మే9(ఆర్ఎన్ఎ): అకాల వర్షాల వల్ల రైతులు చాలా నష్టపోతున్నారని.. కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి రైతులపై పట్టింపు లేదని.. మూడు పంటలకు రైతుబంధు కూడా ఇవ్వలేదని హరీశ్ విమర్శించారు. ఢిల్లీకి లేఖలు రాయడం మాని, వెంటనే పండిన పంటను కొనుగోలు చేయాలని సూచించారు. శనివారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అల్లిపూర్ సొసైటీ వద్ద పొద్దు తిరుగుడు, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు బాధపడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క రివ్యూ మీటింగ్ కూడా పెట్టలేదని విమర్శించారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం కోతల సీజన్ వచ్చినప్పుడల్లా రివ్యూ మీటింగ్‌లు పెట్టి రైతుల అవసరాలన్నీ తీర్చేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం సీఎంతో పాటు మంత్రులు కూడా రివ్యూ చేసిన పాపాన పోలేదని మండిపడ్డారు. వడ్లు, పొద్దు తిరుగుడు, మక్కలు ఎలా కొనుగోలు చేస్తున్నారో చూడడానికి ఒక్క మంత్రి కూడా రైతుల దగ్గరికి రాలేదని మాజీ మంత్రి మండిపడ్డారు. ప్రభుత్వానికి రైతుల కంటే ముఖ్యమైన పని మరేముంటుందని ప్రశ్నించారు. సిద్దిపేట, చిన్నకోడూరు మండలాల్లో సన్‌ఫ్లవర్ రైతులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అని తేడా లేకుండా రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయాలని చెబుతున్నారని.. పంట మార్పిడి చేస్తే కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా సూర్యాపేట, సిద్దిపేట, జాలి తదితర ప్రాంతాల్లో వడ్లను బి గ్రేడ్ పేరుతో, తరుగు పేరుతో రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి.. మాటలు బంద్ చేసి ఐకేపీ సెంటర్ దగ్గరికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడాలి. 40 రోజులుగా సన్‌ఫ్లవర్ కొనుగోలు చేయకపోవడంతో పంటకు చెదలు పడుతున్నాయి' అని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అక్రమ కేసులు పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటా

### సంగారెడ్డి జైలునుంచి క్రిశాంక్ విడుదల

**సంగారెడ్డి,మే9( :** కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నందుకే తనపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ వ్యాఖ్యానించారు. శనివారం ఉదయం సంగారెడ్డి సెంట్రల్ జైల్ నుంచి క్రిశాంక్ విడుదలయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్ని కేసులు పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్ ఏటీఎం కాద్ద కాల్పులు జరిపి దొంగలు పారిపోయారని, కరీంనగర్ జ్యువెలరీ షాపులో దొంగలు కాల్పులు జరిపి నగలు ఎత్తుకెళ్లారని అన్నారు. సీపీ సుమతికి అర్ధరాత్రి రక్షణ లేకుండా పోయిందని క్రిశాంక్ అన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ క్వార్టర్స్‌లోనే రక్షణ లేదని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై కాకుండా శాంతి భద్రతలపై దృష్టి సారించాలని హితవుపలికారు.

# తమిళనాట కొనసాగుతున్న సందిగ్ధత

## విజయ్ తీరుపై డిఎంకె ఆగ్రహం

చెన్నై,మే9 : తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది.
ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది.
రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించాలని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందేనన్నారు. ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో ఇబ్బందులుపడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోందన్నారు. అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతాయన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.

# కాళేశ్వరంను తక్కువ చేసే యత్నం

- అధికారంలో ఉండగా ప్రాణహిత కోసం చేసిందేమీ లేదు
- కెసిఆర్ ముందుచూపుతోనే కాళేశ్వరం నిర్మాణం
- బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



**సిద్దిపేట,మే9 :** కటిక చీకట్లోనూ కారుదీపం లాంటిది కాళేశ్వరం అని హరీశ్‌రావు తెలిపారు. ఎంత కరవు వచ్చినా నదిలో నీళ్లు ప్రవహించే సత్తా మేడిగడ్డకు ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ ముందుచూపుతో ఆలోచించి కాళేశ్వరం నిర్మాణం చేపట్టారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ చేసి మాట్లాడితే తెలంగాణకు ద్రోహం చేసినట్లే అవుతుందని అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ నీటి సౌలభ్యతను తక్కువ చేసి మాట్లాడకండి అని హితవు పలికారు. జలహారతి అంటూ డ్రామాలు తప్ప కాంగ్రెస్‌లో నిజాయితీ లేదని విమర్శించారు. ఆనాడు ఏడున్నరేళ్లు.. ఈనాడు రెండున్నరేళ్లు కాంగ్రెస్ డ్రామాలు చేసిందని మండిపడ్డారు. మేడిగడ్డ మరమ్మతు చేసి సాగు, తాగు నీళ్లు ఇచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. నాలుగేళ్లలో ప్రాణహితను పూర్తి చేస్తామని చెప్పి.. ఇప్పటివరకు తట్టెటెడు మట్టి తీయలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. 2024-25 బ్జడెట్‌లో ప్రాణహితకు రూ.2కోట్లు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. 2025-26 బడ్జెట్‌లో ప్రాణహితకు రూ.30కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రాణహిత చేవెళ్లకు పెట్టింది రూ.50కోట్లు అని అన్నారు. తిప్పి తిప్పి రూ.84 కోట్లే కేటాయించారని.. వీటితో ప్రాణహిత పూర్తవుతందా అని ప్రశ్నించారు.
నిజంగానే కట్టే ఆలోచన ఉంటే బ్జడెట్‌లో నిధులు పెంచాలి కదా అని నిలదీశారు. ప్రాణహితకు సంబంధించి రూ.11వేల కోట్ల పనులు పూర్తయ్యాయని నిన్న రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పాడని మండిపడ్డారు. అసలు కాంగ్రెస్ హయాంలో భూసేకరణ, పనునలకు అయిన ఖర్చు రూ.3708 కోట్లు అని తెలిపారు. రేవంత్ రెడ్డి చెబుతున్న అబద్దాలకూ హద్దూ పద్దూ ఉండాలని అన్నారు. ఆనాడు జలయజ్ఞం కాదు.. ధన యజ్ఞం అన్న రేవంత్ ఇవాళ గొప్పలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఊసరవెల్లిలా రేవంత్ రెడ్డి రంగులు మారుస్తున్నాడని మండిపడ్డారు. 30 నెలలుగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లను మరమ్మతు చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండుటెండల్లోనూ 6400 క్యూసెక్కుల నీరు పోతుందని అన్నారు. మేడిగడ్డ మరమ్మతు చేస్తే కేసీఆర్‌కు పేరొస్తదని తమ్మడిహట్టి అంశం తీసుకొస్తున్నారని తెలిపారు. రాష్ట్రం గురించి రేవంత్ రెడ్డి ఏ మాత్రం ఆలోచించడం లేదని విమర్శించారు.

---------

## మాజీ మంత్రిని ఆల్ ద రెస్ట్ చేయడం దారుణం అందం టిఆర్ఎస్ నాయకులు



**అందోల్ మండల్ ప్రతినిధి మే 9.( చట్టం) న్యూస్ :** గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయం పై బిజెపి గుండాల దాడిని ఖండిస్తున్నాం కరీంనగర్ లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పై దాడి మరియు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారి కారును బండి సంజయ్ గారి అనుచరులు బిజెపి నాయకులు ద్వంసం చేయడం అత్యంత హేయమైన చర్య గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంలో పాడి కౌశిక్ రెడ్డి గారు ప్రెస్ మీట్ లో పాల్గొన్నరు ఆయన పై దాడి చేయాలని ప్రణాళిక బద్దంగా క్యాంప్ కార్యాలయం పై బిజెపి రౌడీలు దాడి చేశారు దాడిని అడ్డుకుంటున్న పోలీసులపై కూడ దాడి చేస్తూ కౌశిక్ రెడ్డి గారి కారును బిజెపి రౌడీ ముకలు ద్వంసం చేసారు రేవంత్ రెడ్డి పాలనలో శాంతి భద్రతలు అదుపుతప్పాయి అనడానికి ఈ దాడి నిదర్శనం ఇలాంటి దౌర్జన్యం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిది పోలీసు అధికారులు స్పందించి దాడికి పాల్పడ్డ బిజెపి పార్టీకి చెందిన వారిని వెంటనే అరెస్టు చేసి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. దీ=ా నాయకులు చాపల వెంకటేశం, సార శ్రీధర్, ఖాజపాష, బిర్ల శంకర్

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అల్లీపూర్ విద్యార్థులు

**రాయికల్ మే 9 చట్టం :** హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన జి అండర్ 16 విభాగంలో శ్రీ హర్షవర్ధన్ లాంగ్జంపులో, బి. రిషి కుమార్, మరియు టి.నవదీప్, జావెలిన్ లో, అండర్ 18 విభాగంలో డి .విశ్వేష్ లాంగ్ జంప్ లో ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ కుమార్ మరియు పి డీ క్రిష్ణ ప్రసాద్ తెలిపారు. వీరు ఇటీవల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభా కనబరిచి రాష్ట్రోటీలకు ఎంపికయినరూ ఎంపికైన విద్యార్థులను సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.



## హర్మ్యూజ్ వద్ద నావలో మంటలు

### భారతీయ నావికుడు దుర్మరణం



న్యూఢిల్లీ,మే9 :హోర్ముజ్ జలసంధికి సమీపంలో ఒక నావలో మంటలు చెలరేగడంతో ఒక భారతీయ నావికుడు కన్నుమూసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ ఘటనలో మరో నలుగురు గాయాలపాలైనట్టు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రమాద సమయంలో నావలో 18 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు. మంటలు చెలరేగటానికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనలో గాయపడ్డ వారికి దుబాయ్‌లో వైద్య చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై దుబాయ్‌లోని భారతీయ కాన్సులేట్ కూడా స్పందించింది. క్షతగాత్రులను ఆసుపత్రిలో పరామర్శించామని తెలిపింది. నావ యజమానితో నిత్యం అందుబాటులో ఉన్నామని కూడా పేర్కొంది. అన్ని రకాల సాయాలను అందిస్తున్నామని తెలిపింది. ఈ ఘటన విచారకరమని కూడా పేర్కొంది. ఇరాన్, యూఎస్ మధ్య హోర్ముజ్ వేదికగా ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్న వేళ ఈ పరిణామానికి ప్రాధాన్యం ఏర్పడింది. శుక్రవారం హోర్ముజ్‌లో ఇరాన్, యూఎస్ దళాలు పరస్పరం కాల్పులకు దిగిన విషయం తెలిసిందే. మొదట కాల్పులకు దిగింది అమెరికాయేనని ఇరాన్ ఆరోపించింది. నౌకలను, సాధారణ పౌరులను అమెరికా టార్గ్గ÷ట్ చేసిందని ఆరోపించింది. కానీ ఇరాన్ దాడులకు తాము ప్రతిదాడులు మాత్రమే చేశామని అమెరికా తేల్చి చెప్పింది. ఈ కాల్పులను చిన్న విషయంగా కొట్టిపారేసిన యూఎస్ అధ్యక్షుడు ట్రంప్ ఆ తరువాత ఇరాన్‌కు గట్టి హెచ్చరిక చేశారు. చర్చలను మళ్లీ ప్రారంభించకపోతే ఇలాంటి దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ముందస్తు నిర్ధారణ పరీక్షలతోనే క్షయ నివారణ సాధ్యం

### జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్



**రాయికల్ మే 9 చట్టం :** ముందస్తు నిర్ధారణ పరీక్షలతో క్షయ వ్యాధి నివారణ సాధ్యమవుతుంది అని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు. రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామంలోనీ ఇటుక బట్టి, కోళ్ళ ఫాంలో పనిచేసే కార్మికులకు శనివారం క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలి లేకపోవడం, దగ్గు, బరువు తగ్గడం, రాత్రి జ్వరం తదితర లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించు కోవాలనీ సూచించారు. క్షయ వ్యాధి గ్రస్తులకు ఉచితంగా పరీక్షలు, మందులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఇల్లెందుల శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ కడకుంట్ల భూమయ్య, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.


## డిప్యూటి సిఎం పవన్ చొరవ

### మస్కట్ నుంచి సొంతూరుకు చేరిన మహిళ

**అన్నమయ్య,మే9(ఆర్ఎన్ఎ):** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో ఏపీకి చెందిన మహిళ మస్కట్ నుంచి క్షేమంగా స్వగ్రామానికి చేరుకుంది. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలానికి చెందిన షెహనాజ్ కుటుంబ జీవనం కోసం ఏజెంట్ ద్వారా మస్కట్‌కు వెళ్లి చిత్ర హింసలకు గురైంది. తనకు జీతం ఇవ్వడం లేదని, వేధింపులకు గురిచేస్తున్నారంటూ భర్తకు వీడియో కాల్ చేసి చెప్పింది. తనను రక్షించాలంటూ డిప్యూటీ సీఎం పవన్‌ను వేడుకుంది. షెహనాజ్ బాధలు విన్న వెంటనే డిప్యూటీ సీఎం పవన్ స్పందించారు. మహిళను స్వగ్రామానికి రప్పించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని తన కార్యాలయ అధికారులకు ఆదేశించారు. ఎట్టకేలకు ఉప ముఖ్యమంత్రి చొరవతో షెహనాజ్ స్వగ్రామానికి చేరుకుంది. కేవలం ఐదు రోజుల్లోనే మస్కట్ నుంచి మహిళను స్వగ్రామానికి డిప్యూటీ సీఎం పేషీ అధికారులు చేర్చారు. మస్కట్ నుంచి ముంబైకి అటు నుంచి విజయవాడకు వాల్మీకిపురం మహిళ షెహనాజ్ చేరుకుంది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పేషీ అధికారులు.. మహిళకి రూ 30,000 నగదు, చీర బహూకరించి సురక్షితంగా స్వగ్రామానికి పంపించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డికి షెహనాజ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. తనను సమస్యల నుంచి రక్షించి స్వగ్రామం చేర్చడంతో పాటు ఆర్థిక సహాయం అందించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపింది.

# "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" లో భాగంగా విద్యా వారోత్సవాలు విజయవంతం చేయాలి






- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 9 ,(చట్టం బ్యూరో)** : ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" లో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యాశాఖ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.

సీఎస్ రామకృష్ణారావు 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక విద్యా వారోత్సవాలు, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, జనగణన సెల్ఫ్ ఎన్యుమరేషన్, ఫార్మర్ రిజిస్ట్రీ, తదితర అంశాలపై, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీ ఎస్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలు ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు ఏడు రోజుల పాటు ప్రణాళికకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. జనగణన ప్రక్రియకు సంబంధించి, సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని వివరించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే తరలింపు చేపట్టాలని వివరించారు. తగినన్ని గన్ని సంచులు, లారీలు, తగినంతమంది హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, డీఐఈఓ శరత్, సీపీఓ శ్రీనివాస చారి, డీఏఓ అఫ్జల్ బేగం, డీటీఓ లక్ష్మణ్, డీసీఓ రామకృష్ణ, పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహా, సహాయ లేబర్ అధికారి నజీర్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో పూర్వ వైభవంతో నైవేద్యాలతో, భక్తులతో కళ కళ లాడాలి

- రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసాహరధి
- శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి విగ్రహ, ప్రతిష్ఠ, సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మే 9 చట్టం ప్రతినిధి...** కలటూరు. గ్రామంలో శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి విగ్రహ,ప్రతిష్ట

మహోత్సవం సందర్భంగా రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ముఖ్యఅతిథిగా హాజరు అయ్యి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వేద పండితులు, ఆలయ పాలకవర్గం సభ్యులు మంత్రికి భాజా బజంత్రీలు,మేల తాలాలతో ఘనస్వాగతం పలికారు. ఆలయ అర్చకులు,ఆలయ పండితులు స్వామివారి తీర్థ ప్రసాదాలను మంత్రికి అందజేసి,మంత్రికి వేద ఆశీర్వచనాలు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు, మంత్రివర్యులను ఘనంగా సత్కరించారు. స్వామివారికి మంత్రివర్యులు



ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు, భక్తులతో కళ కళలాడి,దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకురావాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఆలయ అభివృద్ధికి, సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భక్తులు మనోభావాలకు అనుగుణంగా దైవదర్శనాలు, అన్ని సౌకర్యాలు కల్పించి, భక్తులు మన్ననలు పొందినప్పుడే పాలకవర్గంకు మంచి గుర్తింపు మంచి పేరు వస్తుందని అన్నారు. ఆలయాలు భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు పునాదులు దేవాలయాలు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి ఆధ్యాత్మిక చైతన్యం కలిసివస్తే సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.రాష్ట్రంలో ప్రజలంతా అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రత్యేక పూజలు చేశామన్నారు. రాష్టంలో వర్షాలు సకాలంలో కురిసి రైతులంతా పాడి పంటలతో తుల తూగి, సుఖవంతమైన, ఆరోగ్యవంతమైన, జీవితం గడపాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గం సభ్యులు,కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి,

**మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**

**మహబూబ్ నగర్ 9 మే 2026 ( చట్టం న్యూస్)** : వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణం బైపాస్ రోడ్డు శివాజీ చౌరస్తా వద్ద వరి ధాన్యం కొనుగోలు చేయాలని టిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు.

పండించిన పంటను రైతులకు మార్కెట్లో అమ్ముకొని సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వము విఫలమైందని ఆయన తెలిపారు.

రైతులు వారి పండించి అమ్ముకోవడానికి హరి కోసపడుతున్నారని రైతుల పక్షాన టిఆర్ఎస్ పార్టీ ప్రతి గింజ కొనే వరకు రైతుల పక్షాన పోరాడుతామని ఆయన తెలిపారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరుతో రైతులకు పంగనామాలు పెడుతూ రైతు భరోసా కింద ఎకరాకు 15000 ఇస్తామని అలాగే మహాలక్ష్మి పథకం కింద కుటుంబంలో ప్రతి ఆడబిడ్డకు 2500 ఇస్తామని కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా లక్ష 116 లతోపాటు తులం బంగారం ఇస్తామని ప్రజలను నమ్మించి నట్టేట మంచారని ఎప్పటికైనా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రెండు సంవత్సరాల కాలంలో తగిన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు.

ప్రభుత్వం వెంటనే ప్రతి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయకపోతే పోరాటం చేస్తామని ప్రజల పక్షాన టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు జీవామనగౌడ్ మాజీ సి డి సి చైర్మన్ దేశం చెన్నకేశవరెడ్డి డాక్టర్ సాజిద్ అలీ




అన్న మాజీ కౌన్సిలర్ చింతలపల్లి సంధ్యా రవీందర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు వందల సంఖ్యలో పాల్గొన్నారు

# జిమ్లీ సంప్రదాయ బిజినెస్ కార్డును ఒక ఇంటెలిజెంట్ డిజిటల్ ఐడెంటిటీ తో మార్చిస్తుంది.

విశాఖపట్నం......జిమ్లీ సంప్రదాయ బిజినెస్ కార్డును ఒక ఇంటెలిజెంట్ డిజిటల్ ఐడెంటిటీ తో మార్చిస్తుందని చీఫీజ ట్యాప్,ఇు= కోడ్ లేదా లింక్ ద్వారా మీ ప్రొఫైల్ ను వెంటనే పంచుకోండి. ఇన్నోవర్క్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సి టి ఓ త్రివేణి వేణుగోపాల్ కడలి తెలిపారు. ఋషికొండ వద్ద ఓ ప్రైవేట్ హోటల్ లో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఇతర పక్కన యాసి టి ఓప్ అవసరం లేదు. జిమ్లీని ప్రత్యేకంగా చేసే విషయం ప్రతి దశలో AI: 24/7 మీ గురించి ప్రశ్నలకు సమాధానమిచ్చే అసిస్టెంట్, సమావేశాల తర్వాత స్మార్ట్ ఫాలో-అప్ డ్రాఫ్టులు, AI-పవర్డ్ కార్డు స్కానింగ్ మరియు ఇంటెలిజెంట్ మీటింగ్ నోట్‌లు, అవి ఆటోమాటిక్ గా ట్రాన్స్క్రిప్ట్, చర్యా అంశాలు మరియు







సారాంశాలను కాప్చర్ చేస్తాయి --- కాబట్టి మీరు ఏ సంభాషణలోనైనా ఒక వివరాన్ని కోల్పోరు. ఇది ప్రొఫెషనల్స్, ఫౌండర్స్ మరియు నెట్‌వర్కింగ్ తెలివిగా ఉండాలి అని నమ్మేవారికి నిర్మించబడింది. ాజూజూ క్శీతీవ మరియు Google Play లో ఉచితంగా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ziyaret చేయండి zimly.ai.ఎల్లా మధు సీఈఓ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 9,( చట్టం బ్యూరో)** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో తీవ్రంగా విపలమైందని ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ జగిత్యాల జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖకు విద్యాశాఖ మంత్రి నియమించలేని పరిస్థితిలో ఉన్నదని ముఖ్యమంత్రి తన వద్ద విద్యాశాఖ ను ఉంచుకొని విద్యాశాఖను పట్టించుకోకపోవడం వల్ల కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా చెల రేగిపోతున్నాయని కార్పొరేట్ పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటూ విద్యాశాఖను నిర్వీర్యం చేస్తున్నారని దుయ్య బట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడం లేదని రాష్ట్రంలో విద్యాశాఖకు అనేకమైన హామీలను రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇచ్చిందని కానీ నేడు నెరవేర్చిన పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీ మెంబర్స్ మెంట్ స్కాలర్షిప్స్ కాక విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కళాశాల యజమాన్యాలు టీసీలు ఇవ్వకుండా అందిన కాడికి విద్యార్థుల నుండి దోచుకుంటున్నాయని తెలిపారు. ఈ ప్రభుత్వం విద్యార్థులకు శనిలా మారిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కార్పొరేట్ కళాశాల యజమాన్యాలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ సరైన విధంగా నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదా తక్షణమే వాటిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ బి నాయకులు మెట్టు రాకేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కరీంనగర్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు ఓదెల నరేష్ ;



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 9 ,(చట్టం బ్యూరో)** : గంగాధర మండలం పత్తికుంటపల్లి గ్రామానికి చెందిన గంగాధర లక్ష్మి లచ్చయ్య కుమారుడు మధు వివాహానికి హాజరైన కరీంనగర్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు ఓదెల నరేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.. వారి వెంట కొండయపల్లి విజయ్ గంగాధర మనోజ్ దావ అజయ్ క్రిషాపూర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్ పల్లిలో ఉపాధి హామీ కార్మికులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ




**బోయిన్ పల్లి మండలం/మే 9,( చట్టం న్యూస్) బోయిన్ పల్లి** : మండల కేంద్రంలోని చెరువు వద్ద ఉపాధి హామీ కార్మికులకు గ్రామ సర్పంచ్ నల్లమోహన్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్లమోహన్ మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెరుపుల చందన జలంధర్ గౌడ్ ,వార్డు మెరుపుల సంగీత గంగాధర్,బొజ్జ నరేష్,కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలలో పోషకాహార పంపిణి

**రాయికల్ మే 9 చట్టం** : మండలంలోని వడ్డెర కాలనీ గ్రామం అంగన్వాడీ కేంద్రములో శనివారం గ్రామ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి సెలవుల సందర్భంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు రోజులకు సరిపడా సరుకులు బియ్యము పప్పు, నూనె, గుడ్లు, పాలు, బాలామృతము, బాలామృతం ప్లస్సు, మురుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బియ్యని సుజాత, వార్డు సభ్యులు మాధురి, ఆయమ్మ లక్ష్మి, గర్భవతులు, బాలింతలు తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## చట్టం సాహితీ లోకం

95814 19999

### వేడి గాలులు



దినకరుడు మండుచుండును గాదే వేసవి నందున,
దినము దీర్ఘమాయి బాధించుగ వసుధ నందున!

భానుని ప్రతాపముకు తోడుగా వాయువు జేరెనుగ,
భయంకర వడగాడ్పులు వలజ నందున అధికమాయెనుగ!

పుడమి బీటలు వారి ప్రజలకు ఆటంకము కలిగించును,
పనులకు వెళ్ళు నరులకు ఎండలు బాధించును!

చండ తీవ్రత వలన జంతుజాలము నశించును,
ఎండల కాల మందున జగతి వేడెక్కును!

చెరువు లన్ని నీరు లేక ఎండిపోవునుగా,
తరువు లన్ని పచ్చదనము లేక పండిపోవునుగా!

సదనము లందున శీతలీకరణ సాధనములు అధిక మగునుగ,
సంక్షోభము తోడ విద్యుత్తు మూల్యము పెరుగునుగా!

జనులు ఉదకమును అధికముగా వేసవిన త్రాగవలెను,
జగతిలో తరువులు నాటి చల్లదనమును కలిగించవలెను!

వేడిమి తోడ గాలి వేదించును జీవరాశిని,
వేసవి సమయ మందున వెలుపలకు వెళ్ళక రక్షించవలెను ప్రాణకోటిని!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి,
చెన్నై

## చట్టం సాహితీ లోకం

95814 19999



### కనిపించే దేవత..!

అమ్మా! నీవు ఓపికలో ధరిత్రి
ప్రేమలో దేవతా స్వరూపిణి
మము కాచే గొప్ప సైన్యానివి
మాకు మార్గం చూపిన మార్గదర్శివి.
ఓ అమూల్యమైన జీవన త్యాగమూర్తి
నీవు అఖండమైన ప్రేమమూర్తి
మా జీవన అనురాగమూర్తి.
నీవు కుటుంబ అభ్యుదయ శక్తి.
పురిటి నొప్పులు భరించి నను కన్నావు
ఓపికతో బాదలెన్నో తట్టుకొని పెంచావు
సమాజ స్థితిగతులను పరిచయం చేసావు
మా ఆనందంలో నిన్ను నీవు వెతుకున్నావు
మా మేలు కోసం నిత్యం పరితపించావు
స్వార్థం ఎరుగని ఆత్మీయత నీవు
మోసం తెలియని అమాయకురాలు నీవు
నీ బిడ్డలు నిన్ను చూసినా చూడకపోయినా
నీ మంచి కోరినా కోరకపోయినా
అందరి మంచి కోరే ఆదర్శం నీవు
బిడ్డలకై ఆలోచించే అమ్మ నీవు.


డా. యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు,
భద్రాద్రి కొత్తగూడెం.



## చట్టం సాహితీ లోకం

95814 19999

### మందు గ్లాసుల... మరణ మృదంగం..?



మొన్న సరదాగా మొదలైంది...
నిన్న చెలిలా చెంతకు చేరింది...
నేడు అలవాటై అల్లుకుంది...
రేపు వ్యసనమై వేధిస్తుంది...
ఎల్లుండి మొండి వ్యాధియై...
ఊపిరిమీద ఉచ్చు బిగిస్తుంది...

అది మద్యమైయినా...
అది మత్తు పదార్థమైనా...
అది ధూమపానమైనా...
గుట్కైనా...గంజాయైనా...డ్రగ్సైనా...

మొదట మత్తు...మైకం...
మనసును మురిపిస్తాయి...
మెల్లగా మోహంలో ముంచేస్తాయి...
ఆపై మృత్యువును ముద్దాడమంటాయి...

ఒక్క గ్లాసు...ఒక్కోసారి
ఉత్సాహం కాదు...ఉరితాడు...
ఒక్క పెగ్గు...ఒక్కోసారి
స్టైల్ కాదు...శవపేటిక...
ఒక్క చిటికెడు మత్తు...ఒక్కోసారి
సరదా కాదు...సమాధికి చిరునామా...

గ్లాసులో కనిపించేది
మందే కావచ్చు...కానీ...
అందులో కరిగేది ఆరోగ్యం...
అందులో మునిగేది ఆస్తిపాస్తులు...
కుటుంబ గౌరవ మర్యాదలు...
కన్నీరు కార్చేది కుమిలే కుటుంబం...
అందులో సమాధి అయ్యేది
అందరి ముందరి అందమైన జీవితం...

ఓ మందుబాబుల్లారా...!
"మందు విందు పొందు" అంటూ
మత్తులో మునిగి పోకండి...
మందు గ్లాసులో మత్తు మైకం కాదు...
"మృత్యువు" దాగిఉందని మరువకండి...

మందుకు బానిసలు కాకండి...
మౌనంగా మత్తుకు బలైపోకండి...
అప్పుల అగ్నిగుండంలో
అందమైన కుటుంబాలను
ఆహుతి చేయకండి...

అకాల మరణాలతో ఆనందకర
జీవితాలను అంతం చేయకండి...

భగవంతుడు
వరంగా ప్రసాదించిన
ఈ బంగారు బ్రతుకును...
మత్తుమంటల్లో కాల్చి మసిచేయకండి
సంతోషపు సుగంధపరిమళాలతో
నింపి ఈ జన్మను సార్థకం చేసుకోండి...
పలికండి మత్తుకు స్వస్తి...
ఆపై ఆరోగ్యమే మీకు తరగని ఆస్తి...

రచన:
కవి రత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్
హైదరాబాద్



## చట్టం సాహితీ లోకం

95814 19999

### అందాల రాశి అమ్మ



అమ్మ
అమ్మ లేనిదే ఈ జగతికెక్కడిది..జన్మ
తన ఊపిరితో ప్రాణం పోసి
తన రక్తంతో బొమ్మ గీసి..తన గుండె చప్పుడుతో అనుక్షణం కాపలా కాసి
నీ రాకకై కన్నులు కాయలు కాచేల
ఎదురు చూసి తన తలపుల ప్రపంచంలో
మన తలరాతను రాసే
అందాల రాశి...అమ్మ
మన ఎదుగుదలకు తన ఎదనే వేదిక చేసే
త్యాగమూర్తి...అమ్మ

అండమందు వుండగనే..నీవొక అండ పిండ బ్రహ్మాండాన్నేలే..బ్రహ్మాండమని
అండ దండగ ఉంటూ..
నీ కండ పెరిగే వరకూ తన కండలు కరిగిపోతున్నా..నిండుగ నిలబడి..
తనను తాను దహింప జేసుకొనే జ్వాల..అమ్మ

అమ్మా అమ్మా..
నొప్పి కలిగితే అమ్మ..బొప్పి కడితే అమ్మ
నవ్వి నవ్వి.. అలసిపోతే అమ్మ
ఆది లోనూ.... అంతం లోనూ
నిన్ను తలవని..పిలవని క్షణమ్ము లేదమ్మా
అబ్బ ఏం వరం పొందావమ్మ
కానీ ఎంత విచిత్రమో కదా
మన ఎదుగుదలకు..తన ఎదను వేదిక చేసిన అమ్మను
అత్యానందంలో.. అత్యావేదనలో తప్ప
జీవన ప్రయాణంలో మనతో లేకుండా
చేసుకునేంత ఎత్తుకు ఎదిగిన
మూర్ఖులం మనం ఎంత చిత్రమో కదా!

చిత్ర విచిత్రాలును చేసింది చాలింక
అణువంతున్న నిన్ను అద్భుత చిత్రంగా
మలిచిన అత్యద్భుత చిత్ర కారిణి అమ్మకు
ఈ సృష్టి కోసమే తన జన్మనిచ్చిన
అమ్మకు ఏమిద్దాం
ఏమిస్తే అమ్మకు సంతోషమో...
ఆలోచించండి ఆచరణలో పెట్టండి

..రాజ్ తొర్లపాటి..

## చట్టం సాహితీ లోకం

95814 19999

### కన్నీటి అక్షరాలు - అమ్మ



అమ్మ అమృత వర్షిణి
అమ్మ మాటలు ముత్యాలపు మూటలు
అమ్మ పాటలు మండే పర్వతాల సైతం కరిగించే
అమ్మ ఎదురు చూపులే ఆయుస్సుకు వేయి ఊపిరులు

అమ్మ లేనిది జీవితం వెలితి
ఆరిపోయిన దీపంలా
గూడు చెదిరిన పక్షిలా
తీరం తెలియని నావలా

అమ్మ ప్రేమ అంటే
తప్పటడుగులకు ఊతమైన చేయి
పడిపోతే లేవనెత్తే ధైర్యం
ఆకలి అంటే తన కడుపు మాడ్చుకునే త్యాగం

అమ్మ కళ్ళు
మన కలలను మోసే ఆకాశం
మన బాధను దాచుకునే సముద్రం
ఎన్ని కష్టాలొచ్చినా "నేనున్నాను" అని చెప్పే భరోసా

అమ్మ మనసు
ఎంత తవ్వినా తరగని గని
ఎన్ని తప్పులు చేసినా క్షమించే దేవత
తిరిగి ఏమీ ఆశించని ఏకైక బంధం

ఒకరోజు...
ఆ చేతి స్పర్శ కరువైతే
ఆ లాలిపాట వినిపించదు
ఆ ఎదురుచూపులు కనిపించవు
అప్పుడే తెలుస్తుంది
అమ్మ విలువ

అమ్మే దైవం
అమ్మే లోకం
ఆమె పాదాల చెంతే
నా స్వర్గం, నా ప్రాణం

రచన: ఆనగల్లు మునిరత్నం
పూతలపట్టు,
చిత్తూరు జిల్లా
చరవాణి: 9963288544



## చట్టం సాహితీ లోకం

95814 19999

### అంతిమఘడియ! శివధ్యానం



అద్వేష్టా సర్వభూతానాం మైత్ర కరుణ ఏవచ!
నిర్మమో నిరహంకారః
సమ దుఃఖ సుఖః క్షమీ!

భగవద్గీత లో గీతాచార్యులు భోధించినట్లు సమస్త ప్రాణుల పట్ల ద్వేష భావంలేక మైత్రితో స్నేహపూర్వక కారుణ్యభావం కలిగిన వారే నాకు ప్రియం!

అనాసేయేన మరణం!
వినా దైన్యేన జీవనం!
దేహంచే తవ సాన్నిధ్యం!
దేహిమే పరమేశ్వరం!

దైవదర్శనం తర్వాత ఏకాం తంగా భగవంతుని మనసు నందునిలుపుకొని ఏ నొప్పి ఇబ్బంది లేని మరణం ఇవ్వు!
ఎవరి ముందు తలవంచి అర్థించకుండా వుండే జీవితంశ్రీ ప్రసాదించు! మృత్యువు నా వద్దకు వచ్చినప్పుడునిన్ను దర్శించుకునే భాగ్యం,ప్రసాదిం చమనిఆత్మపూర్వకంగా దేవా నిన్ను వేడుకుంటున్నాను!

ప్రాణంవిడిచేటప్పుడు చెవిలో పడ్డ నారాయణ శబ్దం మాట,
మనసులోని దైవ తలంపు మరుజన్మకు కారణమగు!

కామం! క్రోధశ్చ! లోభంచ! దేహే తిష్టశీతి తస్కరాః!జ్ఞాన రత్నాపహారాయ తస్మాత్ జాగృతః! అరిషడ్వర్గాలు దేహంలో జ్ఞానం అనే రత్నా న్ని అపహరించుటకు పొంచి ఉన్నాయి జాగ్రత్త! ఆద్యంతం ఇంద్రియాలబారినపడక సదా భగవన్నామ స్మరణే ముక్తి మోక్షం జీవన పరమ మార్గం! నహి నహి రక్షతి డుక్రిశీ కర్నే!

డాక్టర్ ప్రాత రాజశేఖర్,
ప్రభుత్వ విశ్రాంత గురుకుల ఉపాధ్యాయులు,
చోడవరం.



## చట్టం సాహితీ లోకం

95814 19999

### వీరాంజనేయుని గేయం

అతి బలవంతా వీరాంజనేయా
అంజలి తనయా మా ఆంజనేయా
కేసరి నందన ఓ ఆంజనేయా
వాయు కుమార మా ఆంజనేయా
అతిబలవంతా

శ్రీరామ భక్తా శ్రీ ఆంజనేయా
రాముని బంటువు ఓ ఆంజనేయా
రాముని కార్యము చేసితివయ్యా
జలధిని లంఘించిన ధీరుడవయ్యా

అతిబలవంతా

లంకకు జేరిన ఓ హనుమంతా
రాక్షస సంహారం చేసితివయ్యా
సీత జాడలను కనుగొంటివయ్యా
శ్రీలంకను కాల్చి వచ్చితివయ్యా

అతిబలవంతా

సీత జాడలను రామునికెరగించి
రామునికి సంతోషం కలిగించితివయ్యా
రాముని ప్రేమను పొందితివయ్యా
సేతుబంధనం చేయించితివయ్యా

అతిబలవంతా

సంజీవిని తెచ్చిన మహా వీరుడవు
సౌమిత్రికి నీవు ప్రాణదాతవు
ఊరూర నీ గుడి ఉన్నది హనుమా
నీదు పూజలు అనుదినం జరుగును సుమా

అక్కి నర్సింలు గౌడ్
విశ్రాంత ఉపాధ్యాయుడు
మల్లాపూర్ రంగారెడ్డి జిల్లా
కవి గాయకుడు



## చట్టం సాహితీ లోకం

95814 19999

### " గొంతు కోత పోటీ వద్దు." " కార్పొరేట్, సామాజిక బాధ్యత కద్దు"



-అమ్మకాల, కొనుగోళ్ల ప్రక్రియ,
-కార్పొరేట్, సామాజిక బాధ్యత వ్యాపారస్థులకు ఉండాలి,
-స్థిరత్వం, ఉపాధి ధ్యేయం కావాలి,
-గరిష్ట సంతృప్తితో, సమష్టి ప్రయోజనం ఉండాలి,
-దోపిడి లేని సమాజాన్ని నిర్మించాలి,
-వినియోగదారుని ఖాతాదారునిగా చెయ్యాలి,
-నేను ఖాతాదారునిపై ఆధారపడి ఉన్నా,నా పై ఖాతాదారుడు ఆధారపడలేదు,
బి వినియోగదారుడు రాజు కావాలి,వీరి సౌభ్రాతృత్వాన్ని కాపాడాలి,
-అమ్మకపు ధరకు సమతూకంగా నాణ్యత ఉండాలి,
-కృత్రిమ గిరాకీ సృష్టించ రాదు, సామాజిక సంక్షేమం,పై దృష్టి సారించాలి,
-చట్టాలకు లోబడి ఉండి,అతివృష్టి, అనావృష్టి ద్వారా ఆర్జన, సంపాదన వద్దు,
-అమ్మకపు పన్ను, వృత్తిపన్ను ,లైసెన్స్ ఫీజు ప్రభుత్వానికి చెల్లించు,
-ఏకవ్యక్తి,భాగస్వామ్య, జాయింట్ స్టాక్ కంపెనీ బహుళ జాతి సంస్థలు నిరుద్యోగులకు వరం కావాలి,
-గొంతు కోత పోటీ వద్దు,సంపూర్ణ పోటీ కద్దు,
-కల్తీ, నాణ్యత లేని,కలుషిత విష జలాన్ని,నాసిరకపు మందులు,పుచ్చు విత్తనాలు, కూడా వ్యా పార వస్తువులుగా ఎంపిక వద్దు,
-ఏకస్వామ్య, గుత్తాధిపత్య పరిమిత,వ్యాపార, ధనిక స్వామ్యం, వాణిజ్య, మార్కెట్ శక్తులు ఆర్థిక వనరులను దోపిడి చేయరాదు,
-సామ్రాజ్య వాద విష సంస్కృతి, సాంప్రదాయాలు బదిలీ వద్దు,
అభివృద్ధి, సంక్షేమం మధ్య సమతూకం మజిలీగా మిగలరాదు,
-స్వదేశీ వస్తువులను కొనుగోళ్లు చెయ్యాలి, విదేశీ వస్తువులు పన్నులకు అవరోధం,
-సహకార సంఘాల ద్వారా వ్యాపారం శిరోధార్యం,మానవ, ఖనిజ, ఆర్థిక, ఇంధన వనరుల వెలికితీత అనివార్యం,
-సామాజిక బాధ్యత వ్యాపారస్థులకు ధ్యేయం,పాటు ఉత్పత్తి ప్రక్రియలో ,ప్రామాణీకరణలో మానవత్వం ఉండాలి,
-పన్నుల ఎగవేతతో, ప్రభుత్వ రాబడికి గండి కొట్టవద్దు,
-ఏకస్వామ్య,గుత్తాధిపత్య, అక్రమ వర్తక విధానాలు నియంత్రణ కోసం ఎం. ర్.టి.పి. ఫెరా, ఫెమా సుంకాలు నిబంధనలు పాటించాలి -వ్యాపారస్తులు, ధరల స్థిరీకరణ,నియంత్రణ,అన్నదాతలకు గిట్టుబాటు ధర లభిస్తుందని ఆశిద్దాం,
-పేదవానికి రొట్టె కావాలి,
-వృద్ధ, ధార్మిక, స్వచ్ఛంద,సాంస్కృతిక, సారస్వత, కళా, కార్మిక ప్రజా ఉపయోగ సంస్థలకు విరాళాలు ఇవ్వండి.
-పేదవానికి విరాళాలు ఆభరణాలు, సుపరిమళ పరిసరాలు,
-అందరి కోసం ఒకరు, ఒకరి కోసం అందరం నినాదం కావాలి,అందులో మేమూ ఉండాలి...

-చందు ఆంజనేయులు, విశ్రాంత ప్రాచార్యులు,
సామాజిక విశ్లేషకులు..

## చట్టం సాహితీ లోకం

95814 19999

## సేవకు ప్రతి రూపం నర్సులు

(మే 12 నర్సుల అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా)



రాత్రుల్లో కూడా తెల్లని
వెలుగులా వచ్చి చీకటిని
తెలియకుండా రోగిలో
ఆశలు చిగురించే
హృదయాలు నర్సులు

రోగి గుండెల్లో ధైర్యాన్ని
నింపి బతుకు పైఆశలు
చిగురింప చేసే ఆశా
కిరణాలు నర్సులు

వ్యాధి గ్రస్తుల పాలిట
ఓదార్పు కిరణం నర్సులు
అలుపెరుగని సేవకు
నిలువెత్తు సాక్ష్యం
అమ్మలాంటి ప్రేమకు
అక్షరరూపం నర్సులు

నర్సులను ప్రతి ఒక్కరూ
సోదరి అంటారు
కాని అలా చూసే వాళ్ళు
చాలా అరుదు.

నర్సులను తెల్ల గులాబీలు
అంటారు గులాబీ స్వచ్ఛతకు
నిశ్శబ్ద ప్రేమకు కరుణకు ప్రతీక

రోగి స్వస్థతలో నర్సుల
సేవలు గణనీయపాత్ర
పోషిస్తాయి
నర్సులు పంచిన ప్రేమ
కొండంత ఐన గోరంత కూడా
పొందలేని జీవితం నర్సులది

కట్టుకున్నవారు కన్న వారు
స్నేహితులు బంధువులు
అయినా చేయలేరు
నర్సుల లాంటి సేవలు
నర్సుల సేవలు వేలాది
ప్రాణాల్లో వెలుగై
నిలుస్తాయి

డాక్టర్లు చేసే వైద్యం సగమైతే
ఆరోగ్య పునర్జీవనంలో
సగం నర్సుల సేవలే ప్రముఖ
సాధనాలు

మందుల వాసనలో
మంద హాసం వీడక
రోగులను కంటి పాపాల
కాపాడే ప్రాణదాతలు

మనసులో బాధలు
గుండెలో బరువులు
జీవితంలో బాధ్యతలు
ఉక్కిరి బిక్కిరి చేసినా
చిరునవ్వు మోముపై
చేరగనివ్వరు క్షణమైనా

భయంతో ఏడుస్తున్న
పిల్లల మధ్య ప్రాణం కోసం
పోరాడుతున్న వృద్ధుల
మధ్య మృదువైన మాటతో
ఆశ నింపేది నర్సులే

తల్లి చేతుల్లో ప్రేమ ఉంటే
నర్సు చేతుల్లో ప్రేమతో
పాటు ప్రాణాన్ని నిలబెట్టే
ఓర్పు ఉంటుంది

అందాలూ ఆడంబరాలు
సింగారాలు సోకులు
ప్రతి స్త్రీకి అందాన్నిస్తాయి
వాటికి నర్సులు ఆమడ దూరం
సేవా సింప్లిసిటీ నర్సుల సొంతం

కులం మతం వయసు
రోగము మనిషి మనసు
ఆస్థి పాస్తులతో సంబంధం లేక
మనిషిని మనిషిగా గౌరవించి
ప్రేమించి ప్రతి వ్యక్తికీ సేవ చేసే
భాగ్యం మాత్రం నర్సులదే
మానవత్వం మూర్తీభవించిన
వ్యక్తిత్వం నర్సుల సొంతం

నర్సుల సేవా జీవితంలో
అడ్డంకులు ఎన్నో
అవరోధాలు ఎన్నో
సంఘర్షణలు ఎన్నో
అంతర్మధనం ఎంతో
ఐనా మానవ సేవే
మాధవ సేవగా తలచి
ఆత్మ తృప్తిని పొందే
గొప్ప అనుభూతి
నర్సుల సొంతం ...

ఓఅందుకే కన్నీటిని కష్టాలని
బాధలను చిరునవ్వుతో కప్పి
త్యాగాల పరంపరలోప్రాణాలకు
తెగించి ఆనందిస్తారు నర్సులు
సేవలో తరిస్తారు
ప్రార్థించె పెదవుల కన్నా
సహాయం చేసే చేతులే మిన్న
అన్న సూక్తి యేనర్సులకు సూర్తి

తెల్లని దుస్తులు లోపల
అలసిన మనసు బయట
ధైర్యం తెల్లదుస్తుల్లో
కనిపించేది ఒక ఉద్యోగి కాదు
తల్లిలా ఓదార్చే హృదయం
అలసట దాచుకొని చిరునవ్వు
పంచే మనసు ప్రాణం కోసం
పోరాడే నిశ్శబ్ద దేవత నర్సు

నర్సు అంటే తల్లి లోని ప్రేమ
ఓర్పు తల్లి తనం మానవత్వం
ఆశ మిళితమై ఉంటుంది
అందరి క్షేమాన్ని కోరే
అలుపెరుగనిసేవ చేస్తూ
ఆరోగ్యాన్ని పంచుతున్న
అపర మాతృమూర్తులైన
నర్సులకు వందనాలు వారి
మానవీయ సేవలకు
అభినందనలు

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
తెలంగాణ ఎకనామిక్ ఫోరం కరీంనగర్
9440245771

# శరవేగంగా ఇరుముడి చిత్ర నిర్మాణం

మాస్ మహారాజ రవితేజ హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ఇరుముడి ప్రస్తుతం టాలీవుడ్‌లో మంచి హైప్‌ను క్రియేట్ చేస్తోంది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ సినిమా మొదటి అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా డివోషనల్ టచ్‌తో పాటు ఎమోషనల్ డ్రామాను కలగలిపిన కథాంశంతో ఈ సినిమా రాబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి. ఈ చిత్రంలో ప్రియా భవాని శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవితేజ గత చిత్రాలకు భిన్నంగా ఓ పవర్‌ఫుల్ మరియు భావోద్వేగభరిత పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. మాస్ ఎలిమెంట్స్‌తో పాటు బలమైన భావోద్వేగాలు కూడా సినిమాలో ప్రధాన ఆకర్షణగా ఉండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతుండగా, తాజాగా లభించిన సమాచారం ప్రకారం చిత్రీకరణ దాదాపు చివరి దశకు చేరుకుందని తెలుస్తోంది. ఇంకా సుమారు నెల రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో మేకర్స్ ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో పనులు పూర్తి చేసే దిశగా ముందుకెళ్తున్నారని తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతాన్ని జీవి ప్రకాష్ కుమార్ అందిస్తున్నారు. ఇప్పటికే పలువురు భిన్నమైన ప్రాజెక్టులతో తన మార్క్ చూపించిన జీవి ప్రకాష్.. 'ఇరుముడి' కోసం కూడా ప్రత్యేకమైన మ్యూజిక్ వర్క్ చేస్తున్నారని సమాచారం. ముఖ్యంగా ఈ సినిమా కాన్సెప్ట్ పట్ల ఆయనే ఎంతో ఎ÷-జగైటెడ్‌గా ఉన్నారని టాలీవుడ్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది.

భారీ నిర్మాణ విలువలతో మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇటీవల వరుస విజయాలతో టాప్ ప్రొడక్షన్ హౌస్‌గా నిలిచిన మైత్రి సంస్థ.. 'ఇరుముడి'ని కూడా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది.




రవితేజ కెరీర్‌లో ఈ సినిమా ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచే అవకాశాలు ఉన్నాయని అభిమానులు భావిస్తున్నారు. యాక్షన్, భక్తి, ఎమోషన్‌ల మేళవింపుతో రూపొందుతున్న ఈ చిత్రం విడుదలకు ముందే మంచి బజ్ సంపాదించుకోవడం విశేషం. అన్ని పనులు పూర్తి చేసిన తర్వాత ఈ సినిమాను అతి త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.


---------




## చట్టం చిత్రం

# రావు బహద్దూర్ మూవీ విడుదల వాయిదా


వెర్సటైల్ నటుడు సత్యదేవ్, విలక్షణ దర్శకుడు వెంకటేష్ మహా కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ సైకలాజికల్ డ్రామా 'రావు బహదూర్' విడుదల తేదీ మరోసారి మారింది. ఈ చిత్రాన్ని తొలుత జూన్ 5న విడుదల చేయాలని చిత్ర బృందం భావించినప్పటికీ, జూన్ 4న రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది' విడుదల కానున్న నేపథ్యంలో బాక్సాఫీస్ వద్ద క్లాష్‌ను తప్పించడానికి మేకర్స్ వెనక్కి తగ్గారు. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు తన సొంత బ్యానర్ 'జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్' ద్వారా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని 'కేరాఫ్ కంచరపాలెం' ఫేమ్ వెంకటేష్ మహా దర్శకత్వంతో పాటు కథ, స్క్రీన్‌ప్లే మరియు ఎడిటింగ్ బాధ్యతలను కూడా స్వయంగా నిర్వహిస్తున్నారు. సత్యదేవ్ సరసన దీపా థామస్ కథానాయికగా నటిస్తుండగా, వికాస్ ముప్పాల, బాల పరాశర్, ఆనంద్ భారతి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఒక పురాతన రాజవంశం, వారసత్వం మరియు రహస్యాల చుట్టూ తిరిగే గ్రిప్పింగ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో సత్యదేవ్ పవర్ ఫుల్ ఎల్డర్లీ లుక్‌లో కనిపించబోతున్నారు. 'అనుమానం పెనుభూతం' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే విడుదలైన పోస్టర్లు మరియు 'ఓ సుందరి' సాంగ్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచాయి.




# విజయ్ బర్త్‌డే..రణబాలి నుంచి గ్లింప్స్ విడుదల




టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు 'రణబాలి' చిత్ర బృందం అదిరిపోయే కానుకను అందించింది. విజయ్‌కి బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. తాజాగా ఈ సినిమా నుంచి కొత్త గ్లింప్స్‌ను పంచుకుంది చిత్రయూనిట్. టాక్సీవాలా వంటి ఘనవిజయం తర్వాత విజయ్ దేవరకొండ, దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ భారీ చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. 19వ శతాబ్దపు రాయలసీమ నేపథ్యంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ హిస్టారికల్ యాక్షన్ డ్రామాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో విజయ్ సరసన రష్మిక మందన్న 'జయమ్మ' అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తుండగా, వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న హ్యాట్రిక్ చిత్రం కావడంతో ఫ్యాన్స్‌లో క్రేజ్ రెట్టింపు అయింది. ఈ చిత్రంలో మరో ప్రధాన ఆకర్షణ ఏమిటంటే, 'ది మమ్మీ' చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ, సర్ థియోడర్ హెక్టర్ అనే బ్రిటిష్ అధికారిగా విలన్ పాత్రలో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ మరియు టి-సిరీస్ సంస్థలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు అజయ్-అతుల్ సంగీతాన్ని అందిస్తుండగా, నీరవ్ షా సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.



# రౌడీ జనార్ధన్ నుంచి ప్రత్యేక పోస్టర్ విడుదల

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు చిత్ర యూనిట్ అదిరిపోయే కానుక అందించింది. యువ దర్శకుడు రవికిరణ్ కోల దర్శకత్వంలో విజయ్ నటిస్తున్న తాజా చిత్రం 'రౌడీ జనార్ధన్. వరుస సినిమాలతో, విభిన్నమైన కథలతో ప్రేక్షకుల ముందుకువస్తున్నారు నటుడు విజయ్ దేవరకొండ. ప్రస్తుతం రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఆయన నటిస్తోన్న చిత్రం 'రౌడీ జనార్దన్'. విజయ్ పుట్టినరోజు సందర్భంగా టీమ్ ప్రత్యేక పోస్టర్ పంచుకుంది. ఇప్పటివరకూ విజయ్ సీరియస్ లుక్‌లో ఉన్న ఫొటోలు పంచుకున్న చిత్రబృందం తాజాగా ఓ లవ్లీ పోస్టర్‌ను షేర్ చేసింది. 'ప్రపంచంతో పోరాడతాడు.. ప్రేమకు లొంగిపోతాడు' అంటూ విజయ్‌కు విషెస్ తెలిపింది. ఇందులో విజయ్‌కు జోడీగా కీర్తి సురేశ్ కనిపించనున్నారు. దిల్‌రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవల ఆయన ఇందులో విజయ్ పాత్ర గురించి కొన్ని విషయాలు పంచుకున్నారు. 'విజయ్ దేవరకొండ ఇప్పటివరకు విభిన్నమైన సినిమాలు చేస్తూ వచ్చాడు. కానీ, ఇలాంటి పూర్తిస్థాయి మాస్ పాత్ర ఇంతవరకు చేయలేదు. తొలిసారి ఈ సినిమాలో తనతో తూర్పుగోదావరి యాసలో మాట్లాడిస్తున్నాం. ఈ కథ విన్నప్పుడే నాకు చాలా వినూత్నంగా అనిపించింది. 80వ దశకం నేపథ్యంలోని ప్రపంచాన్ని మా సాంకేతిక నిపుణులంతా అద్భుతంగా పునఃసృష్టించారు' అని తెలిపారు. ఈ సినిమా నుంచి మేకర్స్ ఒక పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో విజయ్ ఇంటెన్స్ లుక్ అందరినీ ఆకట్టుకుంటోంది. అతడి గుండెపై హీరోయిన్ కాలుపెట్టగా.. ప్రపంచంతో పోరాడే మొండివాడు.. కానీ ప్రేమకు మాత్రమే తలవంచుతాడు అంటూ ఈ పోస్టర్‌కి క్యాప్షన్ ఇచ్చారు. కీర్తి సురేష్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.



# చట్టం స్పోర్ట్స్

## ఆర్‌సీబీ ఆటగాళ్లపై కోహ్లీ ఆగ్రహం!





ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుస విజయాలతో జోరు కనబర్చిన డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) అనూహ్యంగా చతికిలపడింది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. గురువారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన ఆర్‌సీబీ డీఎల్ఎస్ పద్ధతిన 9 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ పరాజయంతో డీలా పడిన ఆర్‌సీబీ ఆటగాళ్లతో ఆ జట్టు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రత్యేకంగా మాట్లాడాడు. లక్నోతో మ్యాచ్ అనంతరం ఆర్‌సీబీ డ్రెస్సింగ్ రూమ్‌లో తన పవర్‌ఫుల్ స్పీచ్‌తో వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచే ప్రయత్నం చేశాడు. గెలిచిన మ్యాచ్‌ల తరహాలో ఆటను ఆస్వాదించలేకపోవడంతోనే పరాజయాలను మూటగట్టుకున్నామని స్పష్టం చేశాడు. ప్రత్యర్థితో పనిలేకుండా ప్రతీ ఒక్కరు ఆటను ఆస్వాదించే ప్రయత్నం చేయాలని సూచించాడు. వరుస మ్యాచ్‌ల్లో ఓడినా పాయింట్స్ టేబుల్‌లో మెరుగైన స్థానంలో ఉన్నామని, ఈ ఓటమితో దిగులు చెందాల్సిన అవసరం లేదని తెలిపాడు. 'ఈ టోర్నీలో మనకి 6 విజయాలు ఎందుకు దక్కాయి? ఎందుకంటే మనం ఆటను ఆస్వాదించాం. మనం ఫలితం గురించి భయపడలేదు. కేవలం మన ఆటను మనం ఎంజాయ్ చేశాం. అదే మనల్ని గెలిపించింది. మనం కేవలం మన ప్రమాణాల గురించి మాత్రమే ఆలోచించాం తప్ప, ప్రత్యర్థి ఎవరనేది అస్సలు పట్టించుకోలేదు. అవతలి జట్టు జెర్సీ రంగు ఏదైనా సరే.. మళ్ళీ మైదానంలోకి అడుగుపెట్టేటప్పుడు మీలో పూర్తిస్థాయి ఉత్సాహం, ఆట పట్ల అమితమైన ఇష్టాన్ని నేను చూడాలనుకుంటున్నాను. మైదానంలోకి వెళ్ళినప్పుడు ప్రత్యర్థి కంటే మన ఆట మీద మనకు పట్టు ఉండాలి. ఓటమి నేర్పిన పాఠంతో మరింత బలంగా తిరిగి రావాలి. మనం మన స్థాయికి తగ్గట్టు ఆడితే.. ఏ జట్టైనా మన ముందు తలవంచాల్సిందే. జెర్సీ రంగు ఏదైనా, మన పోరాట పటిమ ఒక్కటే కావాలి. పాయింట్స్ టేబుల్‌లో మనం మెరుగైన స్థానంలో ఉన్నాం. ఒక్క ఓటమితో కుంగిపోవాల్సిన అవసరం లేదు. మిగిలిన మ్యాచ్‌ల్లో గెలిచి ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలి.'అని తన సహచర ఆటగాళ్లకు విరాట్ కోహ్లీ సూచించాడు. ప్రస్తుతం ఆర్‌సీబీ 10 మ్యాచ్‌ల్లో 6 విజయాలు, 4 ఓటములతో పాయింట్స్ టేబుల్‌లో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఇంకా నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సింది. ఈ నాలుగు మ్యాచ్‌ల్లో రెండింటిని మెరుగైన రన్‌రేట్‌తో గెలిస్తే ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కుతుంది. మూడు గెలిస్తే రన్‌రేట్‌తో సంబంధం లేకుండా ప్లే ఆఫ్స్ చేరుతుంది. నాలుగు మ్యాచ్‌లకు నాలుగు గెలిస్తే.. టాప్-2 ప్లేస్ ఖరారు అవుతుంది. అయితే తమ తదుపరి నాలుగు మ్యాచ్‌ల్లో ముంబై ఇండియన్స్, కేకేఆర్, పంజాబ్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఆర్‌సీబీ తలపడనుంది. ప్రస్తుతం ఈ నాలుగు జట్లు సూపర్ ఫామ్‌లో ఉండటం.. తమ హోమ్ గ్రౌండ్‌లో ఒక్క మ్యాచ్ లేకపోవడం ఆర్‌సీబీని కలవరపెడుతోంది.

## టీమిండియాలోకి వైభవ్ ఎంట్రీ?



భారత క్రికెట్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా, ఏ నోట విన్నా ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ పేరే వినిపిస్తోంది. ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతూ పరుగుల వరద పారిస్తున్న ఈ టీనేజ్ సెన్సేషన్ గురించి టీమిండియా వెటరన్ బ్యాటర్ ఛతేశ్వర్ పుజారా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైభవ్ కేవలం టీ20లకే పరిమితం కాకుండా టెస్టు క్రికెట్ కూడా ఆడాలని, అప్పుడే ఒక ఆటగాడిగా పరిపూర్ణత వస్తుందని పుజారా అభిప్రాయపడ్డారు. కేవలం 15 ఏళ్ల వయసులోనే ఐపీఎల్ వంటి అతిపెద్ద లీగ్‌లో వైభవ్ సూర్యవంశీ అదరగొడుతున్నాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్.. ప్రస్తుత సీజన్‌లో ఆ జట్టు తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఇప్పటివరకు 10 ఇన్నింగ్స్‌ల్లో ఏకంగా 404 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. తన విధ్వంసకర బ్యాటింగ్‌తో భవిష్యత్తు టీమ్ ఇండియా స్టార్‌గా అవతరించాడు. వైభవ్ పెర్ఫార్మెన్స్ చూసి అతడిని వెంటనే టీమిండియా టీ20 జట్టులోకి తీసుకోవాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. అయితే పుజారా మాత్రం వైభవ్ టెస్టు క్రికెట్ ఆడాలని కోరుకుంటున్నారు. "వైభవ్ టీ20ల్లో అద్భుతంగా ఆడుతున్నాడు, అతడికి త్వరలోనే టీమిండియా పిలుపు వస్తుంది. కానీ టెస్టు క్రికెట్ అనేది ప్రతి యువ ఆటగాడి మనసులో ఉండాలి. ఒక ఆటగాడికి గౌరవం, పట్టుదల, టెక్నిక్ అనేవి టెస్టుల నుంచే వస్తాయి. సామర్థ్యం ఉంటే వైభవ్ కచ్చితంగా టెస్టుల్లో కూడా రాణించాలి" అని పుజారా పేర్కొన్నారు. టెస్టు క్రికెట్ గొప్పదే అయినప్పటికీ.. వైట్ బాల్ (పరిమిత ఓవర్ల) నిపుణులకు కూడా తమదైన ప్రాముఖ్యత ఉంటుందని పుజారా చెప్పారు. శ్రేయస్ అయ్యర్, వైభవ్ వంటి ఆటగాళ్లను వారి బలాబలాలకు అనుగుణంగా వాడుకోవాలని సూచించారు. వేర్వేరు ఫార్మాట్లకు వేర్వేరు ఆటగాళ్లను ఎంపిక చేసే విధానాన్ని ఆయన సమర్థించారు. దీనివల్ల ఆటగాళ్లపై ఒత్తిడి తగ్గడమే కాకుండా, ఆయా ఫార్మాట్లలో జట్టు మరింత బలంగా తయారవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. జియోస్టార్ సిటివి హిందీ ఫీడ్ నిపుణుడిగా తన కొత్త పాత్ర గురించి కూడా పుజారా ముచ్చటించారు. టీవీలో మ్యాచ్ విశ్లేషణ చేయడం ద్వారా అభిమానులకు ఆటలోని లోటుపాట్లను వివరించవచ్చని ఆయన చెప్పారు. ఆటగాడిగా తనకున్న అనుభవం ద్వారా ఫీల్డ్‌లో జరిగే పరిస్థితులు, టెక్నిక్, బౌలింగ్ వ్యూహాలను విడమర్చి చెప్పడం వల్ల కుర్రాళ్లకు కూడా ఆటపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఒక ఆటగాడు ఒక షాట్‌ను ఎలా ఆడాడు లేదా బౌలర్ ఏ యాంగిల్ వాడుతున్నాడు వంటి విషయాలు ప్రేక్షకులకు తెలియజేయడం తనకు సంతోషంగా ఉందన్నారు.

## భారత క్రికెట్ జట్టులోకి సపోర్టింగ్ స్టాఫ్



భారత క్రికెట్ జట్టు సపోర్టింగ్ స్టాఫ్ లో కీలక మార్పులు చోటు చేసుకోన్నాయి. స్పిన్ బౌలింగ్ కోసం ప్రత్యేకంగా ఓ కోచ్‌ను నియమించాలని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పట్టుబట్టాడు. ఈ మేరకు బీసీసీఐకి సిఫార్సు సైతం చేశారు. ఈ పదవికి టీమిండియా మాజీ స్పిన్నర్ సాయిరాజ్ బహుతులే పేరును ప్రతిపాదించారు కూడా. బీసీసీఐ ఆమోదం లభిస్తే టీమిండియాలో ప్రత్యేక స్పిన్ కోచ్‌ను నియమించడం ఇదే మొదటిసారి అవుతుంది. ప్రస్తుతం జట్టు సపోర్టింగ్ స్టాఫ్ లో మోర్నే మోర్కెల్ బౌలింగ్ కోచ్‌గా, సితాంశు కోటక్ బ్యాటింగ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. స్పిన్ బౌలింగ్‌కు ప్రత్యేకంగా కోచ్ అంటూ ఎవరూ లేరు. ఈ లోటును పూరించాలని గౌతమ్ గంభీర్ కోరుకుంటున్నారు. గత కొంతకాలంగా భారత స్పిన్నర్ల ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదు. ఇదే గంభీర్ ప్రధాన ఆందోళన. ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన స్పిన్ దళమైన భారత్.. ఇటీవల సొంతగడ్డపైనే ఇబ్బందులు పడుతోంది. 2024లో న్యూజిలాండ్ భారత్‌ను స్వదేశీ టెస్ట్ సిరీస్‌లో ఓడించి చరిత్ర సృష్టించడమే దీనికి నిదర్శనం. గత ఏడాది భారత్‌లో టెస్ట్ సిరీస్‌లో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. సైమన్ హార్మర్, కేశవ్ మహారాజ్ వంటి విదేశీ స్పిన్నర్లు మన పిచ్‌లపై మెరుగైన ప్రభావం చూపారు. కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిల ఫామ్ ప్రశ్నార్థకమైంది. ఈ అంశాలన్నీ జట్టు యాజమాన్యాన్ని పునరాలోచింపజేశాయి. సాయిరాజ్ బహుతులే టీమిండియా మాజీ లెగ్ స్పిన్నర్. ఆయన రెండు టెస్టులు, ఎనిమిది వన్డే ఇంటర్నేషనల్ ఆడారు. టెస్టుల్లో 39 పరుగులు చేసి 3 వికెట్లు, వన్డేల్లో 23 పరుగులుచేసి 2 వికెట్లు సాధించారు. అంతర్జాతీయ కెరీర్ స్వల్పకాలమే అయినా, దేశవాళీ క్రికెట్‌లో ఆయన రికార్డు అద్భుతం. కోచింగ్ పైనా మంచి పట్టు ఉంది. బీసీసీఐ నేషనల్ క్రికెట్ అకాడమీలో కొనసాగుతున్నారు కూడా. ఆయన పలు రంజీ జట్లకు, ఎన్‌సీఏలో యువ ఆటగాళ్లకు శిక్షణ ఇచ్చారు. ఐపీఎల్ ఫ్రాంచైజీలతోనూ పనిచేశారు. ప్రస్తుతం ఆయన పంజాబ్ కింగ్స్ కు స్పిన్ బౌలింగ్ కోచ్‌గా ఉన్నారు. మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ సైతం బహుతులే కోచింగ్ పట్ల ప్రభావితులయ్యారు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సమయంలో ద్రవిడ్ బహుతులేను భారత జట్టులో చేర్చుకోవాలని సిఫార్సు చేశారు. శ్రీలంక పర్యటనలోనూ ఆయన టీమిండియా సహాయక సిబ్బందిలో భాగం. ఇప్పుడాయన సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని గంభీర్ ప్రయత్నిస్తోన్నారు.

## మిచెల్ మార్ష్ మా ఓటమిని శాసించాడు

### ఆర్‌సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ వెల్లడి



మిచెల్ మార్ష్ అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో తమ ఓటమిని శాసించాడని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) కెప్టెన్ రజత్ పాటిదార్ అన్నాడు. మిచెల్ మార్ష్‌ను అడ్డుకునే విషయంలో తాను అయోమయానికి గురయ్యానని తెలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా గురువారం లక్నో వేదికగా జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ డీఎల్ఎస్ పద్ధతిన 9 పరుగుల తేడాతో ఆర్‌సీబీని ఓడించింది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన రజత్ పాటిదార్.. ఒక రెండు షాట్ల దూరంలో విజయాన్ని చేజార్చుకున్నామని చెప్పాడు. ఈ ఓటమికి స్పష్టమైన కారణం ఇప్పుడే చెప్పడం కష్టమని తెలిపాడు. 'లక్ష్యాన్ని ఎలా ఛేదించాలనే విషయంలో మాకు స్పష్టమైన అవగాహన ఉంది. కుర్రాళ్ళు బాగా ఆడారు. మేం ఈ మ్యాచ్‌ను చివరి వరకు తీసుకెళ్ళిన విధానం బాగుంది. కేవలం ఒకటి రెండు షాట్ల దూరంలో ఆగిపోయాం. ఇది బ్యాటింగ్‌కు చాలా అనుకూలమైన పిచ్. బంతి బ్యాట్ మీదకు చాలా చక్కగా వస్తోంది. మ్యాచ్ ముగిసిన వెంటనే విశ్లేషించడం కష్టం. దీని గురించి ఆలోచించడానికి మాకు కొంత సమయం కావాలి. మాకు ఇంకా నాలుగు మ్యాచ్‌లు ఉన్నాయి. ప్రస్తుతానికి ఒక్కో మ్యాచ్‌పైనే దృష్టి పెడుతూ ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నాం. మిచెల్ మార్ష్ ఆడిన తీరు అద్భుతం. ముఖ్యంగా పవర్‌ప్లేలో అతను మమ్మల్ని చాలా ఒత్తిడిలోకి నెట్టాడు. పవర్‌ప్లే ముగిసిన వెంటనే మార్ష్‌కు ఎవరితో బౌలింగ్ చేయించాలనే విషయంలో నేను కాస్త అయోమయానికి గురయ్యాను. అతను ఆడిన విధానం నిజంగా ఒక అసాధారణమైన ఇన్నింగ్స్. మేం ఆడిన తీరు, మా బ్యాటర్లందరూ చూపించిన తెగువ చాలా బాగుంది. ప్రస్తుతం జట్టులో అందరూ ఆత్మవిశ్వాసంతో మంచి మానసిక స్థితిలో ఉన్నారు.'అని రజత్ పాటిదార్ చెప్పుకొచ్చాడు. పదే పదే వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌ను అంపైర్లు 19 ఓవర్లకు కుదించగా.. ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ 3 వికెట్లకు 209 పరుగులు చేసింది. మిచెల్ మార్ష్(56 బంతుల్లో 9 ఫోర్లు, 9 సిక్స్‌లతో 111) సెంచరీతో చెలరేగగా.. నికోలస్ పూరన్(23 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 38), రిషభ్ పంత్(10 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 32 నాటౌట్) దూకుడుగా ఆడారు. ఆర్‌సీబీ బౌలర్లలో జోష్ హాజెల్‌వుడ్, కృనాల్ పాండ్యా, రసిక్ సలామ్ తలో వికెట్ తీసారు. అయితే డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఆర్‌సీబీ లక్ష్యాన్ని 19 ఓవర్లలో 213 పరుగులుగా నిర్ణయించారు. అనంతరం ఆర్‌సీబీ నిర్ణీత 19 ఓవర్లలో 6 వికెట్లకు 203 పరుగులే చేసి ఓటమిపాలైంది. రజత్ పాటిదార్(31 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్‌లతో 61), దేవదత్ పడిక్కల్(25 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 34), టిమ్ డేవిడ్(17 బంతుల్లో4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 40), కృనాల్ పాండ్యా(28 నాటౌట్), రొమారియో షెపర్డ్(23) రాణించినా ఫలితం లేకపోయింది. లక్నో బౌలర్లలో ప్రిన్స్ యాదవ్(3/33) మూడు వికెట్లు తీయగా.. షెహ్‌బాజ్ అహ్మద్ రెండు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ షమీకి ఒక వికెట్ దక్కింది.

## పూర్తిగా మారిపోనున్న ఐపీఎల్ షెడ్యూల్..




ఐపీఎల్ అభిమానులకు అదిరిపోయే గుడ్ న్యూస్... ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ లీగ్ ఐపీఎల్ భవిష్యత్తులో మరిన్ని మెరుపులు మెరిపించబోతోంది. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2026 సీజన్ అభిమానులను అలరిస్తుండగానే, బీసీసీఐ ( రాబోయే సీజన్ల కోసం ఒక భారీ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసింది. ఇకపై ఐపీఎల్ అంటే కేవలం రెండు నెలల సందడి మాత్రమే కాదు.. అంతకు మించి ఉండబోతోంది. ముఖ్యంగా మ్యాచ్‌ల సంఖ్య విషయంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ తాజాగా లీగ్ భవిష్యత్తుపై ఒక కీలక అప్‌డేట్ ఇచ్చారు. రాబోయే మీడియా రైట్స్ సైకిల్ (2028 నుంచి) కోసం టోర్నమెంట్ ఫార్మాట్‌లో పెద్ద మార్పులు చేయాలని బీసీసీఐ యోచిస్తోంది. ప్రస్తుతం ఒక సీజన్‌లో ప్లేఆఫ్స్‌తో కలిపి 74 మ్యాచ్‌లు జరుగుతుండగా, 2028 నుంచి ఈ సంఖ్యను ఏకంగా 94కి పెంచబోతున్నారు. దీనివల్ల ఆటగాళ్లకు సవాలు పెరగడమే కాకుండా, ప్రేక్షకులకు మరిన్ని ఉత్సాహభరితమైన పోరాటాలు చూసే అవకాశం లభిస్తుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఒక టీమ్ లీగ్ స్టేజ్‌లో 14 మ్యాచ్‌లు ఆడుతోంది. అయితే 2028 నుంచి ఈ సంఖ్య 18కి చేరనుంది. అంటే టోర్నమెంట్ మరికొన్ని రోజులు అదనంగా జరుగుతుంది. పాయింట్ల పట్టికలో టాప్ ప్లేస్ కోసం జరిగే యుద్ధం ఇప్పుడు మరింత రసవత్తరంగా మారనుంది. మ్యాచ్‌ల సంఖ్య పెరగడం వల్ల ఆటగాళ్ల ఫిట్‌నెస్, జట్ల వ్యూహాలు కూడా మారే అవకాశం ఉంది. మ్యాచ్‌లు పెరుగుతున్నాయి కదా అని కొత్త టీమ్స్ వస్తాయని భావిస్తే పొరపాటే. ఐపీఎల్‌లో ప్రస్తుతానికి ఉన్న 10 జట్లే కొనసాగుతాయని అరుణ్ ధుమాల్ స్పష్టం చేశారు. కొత్త జట్లను ఇప్పుడే చేర్చడం సరైన నిర్ణయం కాదని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. అందుకే ఉన్న 10 జట్ల మధ్యే మ్యాచ్‌ల సంఖ్యను పెంచి లీగ్‌ను మరింత పటిష్టం చేయాలని నిర్ణయించారు. దీనివల్ల నాణ్యమైన క్రికెట్ ప్రేక్షకులకు అందుతుందని బోర్డు ఆశిస్తోంది.మ్యాచ్‌ల సంఖ్యను 94కి పెంచడం వెనుక అసలు కారణం హోమ్ అండ్ అవే ఫార్మాట్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయడమే. అంటే ప్రతి జట్టు మరో జట్టుతో రెండుసార్లు తలపడుతుంది. ఒక మ్యాచ్ తన సొంత మైదానంలో ఆడితే, రెండో మ్యాచ్ ప్రత్యర్థి జట్టు మైదానంలో ఆడుతుంది. దీనివల్ల అన్ని జట్లకు సమానమైన అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం గ్రూప్ సిస్టమ్ వల్ల కొన్ని జట్లతో ఒకే మ్యాచ్ ఆడే పరిస్థితి ఉంది, కానీ 2028 నుంచి ఈ లోపం తొలగిపోనుంది.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999